జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 19 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 165 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మెట్రో ఫేజ్-2 అనుమతులకు కసరత్తు

**ప్రక్రియను వేగం చేసే పనిలో అధికారులు**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించిన అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మెట్రో ప్రాజెక్టుకు అవసరమైన ఎన్‌సీఓలను త్వరగా జారీ చేయాలని పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో..

## పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

**ఇందిరమ్మ ఇళ్లకు రూ.230కే సిమెంట్ బస్తా**

**సామాజిక బాధ్యతను ప్రశంసించిన మంత్రి పొంగులేటి**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ

మిగతా 2లో..

# అంతా నా ఇష్టం..

## గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటేషన్ల దందా!



- బాలికల గురుకులంలో పురుష హెడ్మాస్టర్?
- ఉన్నతాధికారుల పర్మిషన్ లేకుండానే నియామకం
- ఇన్‌ఛార్జ్ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ ఇష్టారాజ్యం!
- ప్రభుత్వ జీవోలకు ఇన్‌ఛార్జ్ డిప్యూటీ తిలోదకాలు
- బాలికల రక్షణ, ప్రైవసీపై తల్లిదండ్రుల తీవ్ర ఆందోళన

మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో అక్రమాల పర్వం కలకలం రేపుతోంది. ప్రభుత్వ నిబంధనలు, సర్వీస్ రూల్స్, విద్యార్థినుల రక్షణను పూర్తిగా పక్కనబెట్టి అదనపు బాధ్యతలు డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ తన ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు ఇస్తూ నియామకాల్లో చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, సెక్రటరీ, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ వంటి ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి కూడా తీసుకోకుండానే విచ్చలవిడిగా ఆర్డర్లు ఇచ్చేసినట్లు విమర్శలు వస్తున్నాయి.

మహబూబాబాద్, ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి: గంగారం మండలంలోని గిరిజన బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకున్న ఉల్లంఘన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. తెలంగాణ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996 లోని 'రూల్ 22-ఎ(2)' తో పాటు, ట్రైబల్ వెల్ఫేర్ రిక్రూట్‌మెంట్ రూల్స్ ప్రకారం బాలికల రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్లలో కేవలం మహిళా ఉద్యోగులనే నియమించాలి. ఒకవేళ మహిళా సిబ్బంది అసలే లభించని పక్షంలో 50 ఏళ్లు దాటిన పురుష ఉద్యోగికి తాత్కాలిక బాధ్యతలు అప్పగించవచ్చు. అయితే, ప్రమోషన్లు లేదా డిప్యూటేషన్ల సమయంలో పురుష ఉద్యోగికి పోస్టింగ్ వస్తే ఆయనను బాలుర పాఠశాలకో లేదా కో-ఎడ్యుకేషన్ స్కూల్‌కో కేటాయించాల్సి ఉంటుంది. కానీ, ఈ నిబంధనలన్నింటినీ మరుగున పరిచి, సదరు పురుష ఉద్యోగిని ఏకంగా గంగారం గిరిజన బాలికల గురుకులంలోనే హెడ్మాస్టర్‌గా డిప్యూటేషన్‌పై నియమించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**జీవో నెం. 56ను ఆసరాగా చేసుకొని దందా?..:**

తప్పుడు ఉత్తర్వులు (జీవో నెం. 56) ఆసరాగా చూపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఈ డిప్యూటేషన్ కేటాయించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వందలాది మంది బాలికలు రాత్రింబవళ్లు నివాసముండే క్యాంపస్‌లో ఒక పురుషుడికి పాలనా పర్యవేక్షణ అప్పగించడం

మిగతా 12 లో..

## ఇక హర్మూజ్ మాదే

**ఇక అమెరికాలో భాగమే**

**ట్రంప్ సంచలన ప్రకటన**



న్యూఢిల్లీ,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): ఇరాన్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం గడువు ముగిసిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ లో ఓ పోస్టు పెట్టారు. అందులో 'అమెరికా కొత్త భూభాగం హర్మూజ్' అని పేర్కొంటూ ఓ మ్యాప్‌ను ఉంచారు. ఆ మ్యాప్‌లో హర్మూజ్ జలసంధిని ఓ రౌండ్‌తో మార్క్ చేసినట్టు ఉంది.

మిగతా 2 లో..



“ప్రజాపాలనలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఉన్నాయి. సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని గీత కార్మికులు కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు స్థలాన్ని నేనే సూచించాను. ఇక్కడ టూరిజం కార్యాలయం ఉండేది. విగ్రహం కోసం ఖాళీ చేయించా. ట్యాంక్‌బండ్‌కు ఎవరొచ్చినా, సర్వాయి పాపన్న విగ్రహం కనపడేలా స్థలం ఎంపిక చేశాను. దేశవిదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు కనపడేలా విగ్రహం ఏర్పాటు చేశాం. బహుజనుల నుంచే పుట్టుకొచ్చిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్”- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# గీత, చేనేతలకు కొత్త పింఛన్లు

## అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం

- ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు
- హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ
- 2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం
- బిఆర్‌ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు
- ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం
- విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్

మిగతా 12 లో..

## 20 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

**పది రోజుల పాటు యూకె, అమెరికా సందర్శన**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆగస్టు 20 నుంచి 30వ తేదీ వరకు లండన్, అమెరికాలో సీఎం పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలను సందర్శించడంతో పాటు వివిధ సమావేశాల్లో పాల్గొననున్నారు. ఆగస్టు 20వ తేదీ అర్ధరాత్రి 12:30 గంటలకు న్యూఢిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరనున్నారు.

మిగతా 12 లో..

## కాంగ్రెస్, ఎంఐఎంను దేశం నుంచి తరిమికొట్టాలి

**వందేమాతరం గీతాన్ని అవమానించడం దేశాన్ని అవమానించడమే**

**దేశభక్తిపైనా కాంగ్రెస్ సెన్సార్ విధిస్తోందా?**

**లక్షలాది మందితో సామూహికంగా వందేమాతరం ఆలపిస్తాం**

## కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి ): వందేమాతరం గీతాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను దేశం నుంచి తరిమికొట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలకు దేశభక్తి లేదని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే వందేమాతరం గీతాన్ని పూర్తిగా ఆలపించకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ టవర్ సర్కిల్‌కు వచ్చిన బండి సంజయ్.. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,

మిగతా 12 లో..



## నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

- ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం
- 24 గంటల్లోనే 34 రిజిస్ట్రేషన్లు పూర్తి
- జరిగిన తప్పును సరిదిద్దుకుంటున్నాం
- మీడియాతో మంత్రి పొంగులేటి వివరణ




హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): 22ఏ నిషేధిత భూముల జాబితాలోకి పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యను పరిష్కరించే పక్రియను వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 24 గంటల్లోనే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4.. మొత్తం 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజలు ఆందోళన

మిగతా 12 లో..

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

**నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2 లో..




## పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

**క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రం**

**పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు ఆహ్వానం**

**2035నాటికి 26,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ లక్ష్యం**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటన**

**హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ ప్రారంభించిన భట్టి**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడిదారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ

మిగతా 12 లో..

## ఏసీబీకి చిక్కిన టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్

**20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): నగరంలోని ఫూల్‌బాగ్‌లోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో అవినీతిపై ఏసీబీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఆ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్

మిగతా 12 లో..

# సంపాదకీయం

## ముష్కరుల కదలికలపై కన్నేయాలి!

గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక ల్‌ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను పూ÷-రోత్సహిస్తోందని అంటున్నారు. ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎన్‌ఎస్‌జీ, ఎన్‌ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తరవాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టులు లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ధి చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు. ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడున్న 3శాతం మంది హిందువులను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమిసి పోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మత మార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు. పుణెలో టిసిఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్ధతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి పోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్క ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తరవాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది. ఈ దేశంపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం.

## ఇక హర్మూజ్ మాదే

మొదటిపేజీ తరువాయి..

హర్మూజ్ జలసంధిపై పూర్తిగా నియంత్రణ తమకే ఉందని ట్రంప్ ఇన్నాళ్లూ వాదిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్ యూఎస్ మధ్య అవగాహన ఒప్పందాన్ని మళ్లీ పొడిగించడానికి ప్రయత్నిస్తున్నారా? అని ఓ సమావేశంలో విలేకరులు ప్రశ్నించగా, ట్రంప్ తల అడ్డంగా ఊపారు. ప్రస్తుతం ఇరాన్‌తో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి వద్ద అమెరికా నౌకాదళం దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతోందని అన్నారు. "హర్మూజ్ ప్రస్తుతం తెరిచే ఉంది. అది పనిచేస్తోంది. ఆ జలమార్గంలోని వాటర్ మైన్స్‌ను తొలగించడం లేదా పేల్చివేయడం జరిగింది. ఈ చర్యల వల్ల ప్రస్తుతం చమురు ధరలు తగ్గుతున్నాయి. ఇక ముందు కూడా తగ్గుతూనే ఉంటాయి" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ అణుకార్యక్రమాన్ని సాగనీయమని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. "వారిని అణ్వాయుధాలు తయారు చేయనివ్వం. గతంలో మేము బి-2 బాంబర్లతో దాడి చేశాం. ఈ దెబ్బతో ఒక వేళ వారు అణ్వాయుధాలు తయారు చేయాలనుకున్నా దానికి చాలా సమయం పడుతుంది" అని ట్రంప్ అన్నారు. మరోవైపు తమ డిమాండ్లు నెరవేర్చే వరకు హర్మూజ్ జలసంధిపై తమ పట్టును కొనసాగిస్తామని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ గాలిబాఫ్ మంగళవారం స్పష్టం చేశారు. "ఒప్పందం ప్రకారం అమెరికా హర్మూజ్ దిగ్బంధనాన్ని ఎత్తేయాలి. స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను వెంటనే విడుదల చేయాలి. ఇరాన్ చమురుపై ఆంక్షలను తొలగించాలి. అమెరికా సైనిక చర్యలకు ముగింపు పలకాలి. అప్పటివరకు హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేది లేదు" అని బాఘేర్ గాలిబాఫ్ స్పష్టంచేశారు. ఇంతకు ముందు హర్మూజ్ జలసంధి నియంత్రణ విషయంలో ఇరాన్‌తో కలిసి అడుగులు వేయవద్దని ఒమన్‌ను ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. అమెరికా వైఖరికి విరుద్ధంగా ఒమన్ మధ్యలో జోక్యం చేసుకుంటే 'వారిపై బాంబుల వర్షం కురిపించి నాశనం చేస్తాం' అని తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధితో జరిగిన ఫోన్ కాల్‌లో ట్రంప్- పశ్చిమాసియా ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడారు. జూన్‌లో కుదిరిన 60 రోజుల అవగాహన ఒప్పందం (వీశీఖ) గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించాలంటే ఇరాన్ వెంటనే తెల్ల జెండా ఎగరేసి లొంగిపోవాలని ట్రంప్ అన్నారు అయితే దీనికి సంబంధించి తనకు ఎలాంటి నిర్దిష్ట గడువు లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై తానేమీ తొందర పడటం లేదని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వంపై ఆర్థికంగా తీవ్ర ఒత్తిడి పెంచేందుకు అమెరికా నౌకాదళం అమలు చేస్తున్నటువంటి జల దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ నాయకులు 'మంచి పోకర్ ఆటగాళ్లు' అయినప్పటికీ, అమెరికా నావల్ బ్లాకేడ్ కారణంగా ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంకా నవంబరులో జరగబోయే అమెరికా మధ్యంతర ఎన్నికలకు తన నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.

## ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెళి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సహజ ప్రవాహాలపై మాత్రమే ఆధారపడే జలాశయాల్లో నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమేనని, కానీ నమ్మదగిన ప్రత్యామ్నాయ వనరుల నుంచి తిరిగి నింపుకునే అవకాశం ఉన్న చోట సాగునీటిని అనవసరంగా నిలిపివేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. దేవాదుల, నిజాంసాగర్, స్వర్ణ, సదర్మట్ ఆనకట్ట, రామడుగు, బుగ్గలవాగు, రామపల్లి, పాలెంవాగు, గౌరవవరం, పోచారం, రాజీవ్ సాగర్, నెలవాయి, వట్టివాగు, నల్లవాగు, పాల్వాయి పురుషోత్తంరావు (ఎర్రవాగు), చెల్మెలవాగు (ఎన్టీఆర్ సాగర్) ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసీ జలాలను కూడా సమర్థంగా వినియోగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగునీటి ప్రణాళికలు జలాశయంలోని వాస్తవ నిల్వలు, వస్తున్న ప్రవాహాలకు అనుగుణంగానే ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నిజాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్, సింగూరు సహా గోదావరి బేసిన్‌లోని ఇతర ప్రధాన జలాశయాల పరిస్థితిని కూడా సమగ్రంగా సమీక్షించారు. సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్యామ్‌కు అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను వేగవంతం చేయాలని, తాజా నీటి నిల్వలను మరోసారి ధ్రువీకరించి సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీర్లకు సూచించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ



(ఎస్‌ఎల్‌బీసీ) సొరంగం పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి తవ్వకం కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. భౌగోళికంగా అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో ఇంజినీర్లు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భద్రత విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనుల వేగాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. జలవనరులకు సంబంధించిన అన్ని సాంకేతిక అధ్యయనాల్లో కేంద్ర జల సంఘం, భారత వాతావరణ శాఖ (ఎఓఆ) తాజా సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కాలం చెల్లిన సమాచారంపై ఆధారపడకుండా నదుల క్రాస్ సెక్షన్లను తాజా పరిస్థితులకు అనుగుణంగా నవీకరించాలని సూచించారు. ÷రిళిలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఏర్పడే అవకాశం ఉన్న ముంపు ప్రభావంపై అధ్యయనం చేస్తున్న ఐఐటీ నిపుణులతో త్వరితగతిన తదుపరి సంప్రదింపులు జరపాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ భూభాగంలో ఎంతమేర వరద ప్రభావం లేదా ముంపు ఏర్పడే అవకాశం ఉందన్న అంశంపై శాస్త్రీయమైన, తిరుగులేని సాంకేతిక ఆధారాలను సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన రక్షణ చర్యలను కేంద్రం నుంచి కోరేందుకు ఈ అధ్యయనం తెలంగాణకు బలమైన ఆధారంగా నిలవాలని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై కూడా మంత్రి విస్తృతంగా సమీక్షించారు. ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణలు, సుప్రీంకోర్టులోని కేసులు, కృష్ణా జలాల నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పరిధి తదితర అంశాలపై ఇంజినీరింగ్, న్యాయ విభాగాల అధికారులు సమన్వయంతో సంక్షిప్తమైనా సమగ్రమైన నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నీరు ప్రకృతి ఇచ్చే సంపద మాత్రమే కాదు... ప్రజల భవిష్యత్తుకు ప్రభుత్వం నిర్వహించాల్సిన బాధ్యత. తాగునీటిని కాపాడాలి... రైతు పంటను నిలబెట్టాలి... రేపటి అవసరాన్ని విస్మరించకుండా నేటి అవసరాన్ని తీర్చాలి. అందుకే ఈ సమయంలో ప్రతి టీఎంసీకి లెక్క ఉండాలి... ప్రతి విడుదలకు శాస్త్రీయ కారణం ఉండాలి... ప్రతి నిర్ణయంలో రైతు ప్రయోజనం, ప్రజల తాగునీటి భద్రత ప్రతిబింబించాలి' అన్న దిశలో అధికారులు పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (అడ్మినిస్ట్రేషన్) టి. శ్రీనివాస్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఓ అండ్ ఎం, క్వాలిటీ కంట్రోల్) ఆర్. మధుసూదన్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు. అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? వాస్తవంగా వినియోగించగల నీరు ఎంత? ఇప్పటికే కేటాయించిన అవసరాలు ఎంత? వాటన్నింటినీ మినహాయించిన తర్వాత సాగునీటికి మిగిలేది ఎంత? అన్న వివరాలు ప్రతి నివేదికలో స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నిల్వలు, ప్రవాహాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

÷ుగిలిన ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్పష్టమని మంత్రి పేర్కొన్నారు. నమ్మదగిన ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకొని నిలువునా ఉన్న పంటలను కాపాడాలని, ప్రవాహాలపై అనిశ్చితి ఉన్న జలాశయాల్లో నీటిని జాగ్రత్తగా సంరక్షించాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని ఆదేశించారు. వైరా రిజర్వాయర్ పరిస్థితిని ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, గోదావరి జలాలతో తిరిగి నింపుకునే అవకాశం ఉన్నప్పుడు సాగునీటి విడుదలలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు.



## ఉద్యమకారుల పోరాటం ఆధారంగా వర్గీకరణ

### త్వరలోనే ఉద్యమకారుల గుర్తింపునకు చర్యలు

### చైర్మన్ డాక్టర్ కె కేశవరావుతో కమిటీ సభ్యులభేటీ

### ముసాయిదా, సంక్షేమ విధివిధానాలపై కీలక సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు గారి నివాసంలో కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కీలక భేటీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13,000 మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీలతో నిర్వహించిన విస్తృత సంప్రదింపుల ద్వారా సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తుల ఆధారంగా రూపొందించిన 'చర్చలపై ఒక ముసాయిదా నోట్' పై ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు. సేకరించిన క్షేత్రస్థాయి సమాచారం ప్రకారం ఉద్యమకారులను క్రింది గ్రూపులుగా గుర్తించే విధానాన్ని కమిటీ ప్రాథమికంగా పరిశీలించింది. మొదటి కేటగిరీ (అమరుల కుటుంబాలు): ఉద్యమ క్రమంలో అమరులైన వారు సుమారు 1400 మంది వరకు సమాచారం ఉండగా, గతంలో కొందరికి మాత్రమే సహాయం అందింది. మిగిలిన అర్హులైన అమరుల కుటుంబాలను గుర్తించి పూర్తి న్యాయం చేయడం. రెండవ కేటగిరీ (గాయపడిన ఉద్యమకారులు): పోలీసు కాల్పుల్లో, లాఠీచార్జీల్లో శాశ్వత అంగవైకల్యం పొందిన వారు మరియు ఆత్మహత్యాయత్నాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు. మూడవ కేటగిరీ (జైలు జీవితం గడిపిన వారు): తొలిదశ (1969), మలిదశ ఉద్యమాల్లో ప్రివెంటివ్ కస్టడీ, రిమాండ్, తీవ్ర జైలు శిక్షలు అనుభవించిన విద్యార్థులు, ఉద్యమకారులు. నాల్గవ కేటగిరీ (కేసులు నమోదైన వారు): నాటి ఉద్యమ సమయంలో క్రిమినల్ కేసులు, బెయిలబుల్/నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొన్న శ్రేణులు. ప్రత్యేక కేటగిరీలు (సంస్థాగత / క్రియాశీలక శ్రేణులు): కేసులు నమోదు కానప్పటికీ.. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్-ధామ్ కళాకారులు మరియు వివిధ సంస్థల సభ్యులు. ఉద్యమకారులకు ఈ మూడు విధానాల్లో గౌరవం దక్కాలని కమిటీ స్పష్టం చేసింది. ఉద్యోగులు మరియు వసతి కలిగిన వారు కేవలం 'గుర్తింపు కార్డు / ప్రశంసా పత్రం' ఆశిస్తుండగా.. నిరుపేద, నిరుద్యోగ యువత 250 గజాల ఇంటి స్థలం, నిర్మాణానికి ఆర్థిక సాయం, పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, పిల్లలకు ఉచిత విద్య, స్వయం ఉపాధి రుణాలు కోరుతున్నారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ తరహాలో సంక్షేమ పథకాలకు పూర్తి చట్టబద్ధత కల్పించడంతో పాటు శాశ్వత కమిషన్ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం చైర్మన్ కేకే, కమిటీ సభ్యులు తదుపరి చేపట్టవలసిన చర్యలను ఖరారు చేశారు. ఉద్యమకారులు దరఖాస్తు చేసుకోవడానికి త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ / పోర్టల్ ద్వారా అవకాశం కల్పిస్తారు. పారదర్శకమైన ఆన్‌లైన్ దరఖాస్తు నమూనాను సిద్ధం చేయడం జరుగుతంది. శాసనసభ్యులు , శాసనమండలి సభ్యులతో విస్తృత స్థాయి చర్చలు జరపడం. మిగిలి ఉన్న ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులతో సంభాషణలు పూర్తి చేయడం. ఇప్పటివరకు జరిగిన అన్ని చర్చల సమగ్ర నివేదికను, మినిట్స్‌ను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమర్పించాలని నిర్ణయించారు.

## పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి..

ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధరల తగ్గింపుపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ మినహా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే గణనీయ సంఖ్యలో 85 శాతం ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశాం. అలాగే క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ కు శ్రీకారం చుట్టాం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం లేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఎంతటి ఆర్థిక భారం పడినా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణ పురోగతికి అనుగుణంగా విడతల వారీగా ప్రతి సోమవారం పారదర్శకంగా నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ బృహత్తరమైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణలో గుడిసెలు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి వర్గం సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పేదవాడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయమందిస్తే ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలను కూడా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. మంత్రిగారి విజ్ఞప్తి మేరకు ఒక్కో బస్తాను 230 రూపాయిలకు ఇవ్వడానికి యాజమాన్యాలు అంగీకరించాయి. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పరిశ్రమల యాజమాన్యాలతోపాటు హౌసింగ్ సెక్రటరీ వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో ఫేజ్-2 అనుమతులకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

జయేష్ రంజన్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సచివాలయంలో కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులతో జయేష్ రంజన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్‌ఎమ్‌ఆర్‌ఎల్ ఎండీ, హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. కేంద్ర అనుమతుల కోసం డీపీఐఐటీ నెట్‌వర్క్ ఎ÷-లానింగ్ గ్రూప్ ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహించారు. ఫేజ్?2లో భాగంగా 7 కారిడార్ల ద్వారా మొత్తం 122.9 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన భూసేకరణ, రైల్వే క్రాసింగ్‌లు, మూసీ నది దాటే ప్రాంతాలు, గ్యాస్ పైప్‌లైన్లు, విమానాశ్రయ పరిధిలో నిర్మాణ అనుమతులపై సమావేశంలో చర్చ జరిగింది. ప్రతిపాదిత కారిడార్లకు అన్ని శాఖలు త్వరితగతిన ఎన్‌సీఓలు జారీ చేయాలని సర్ఫరాజ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. ఫేజ్?2 పనులు ముందుకు సాగితే హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత విస్తరించి, నగరంలో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంది.

**CHANGE OF NAME**

I, SHAIK ZAKEER HUSSAIN S/O SHAIK HUSSAIN (Old Name) hereby changing my name and henceforth in future. I would be known as SHAIK ZAKIR HUSSAIN S/O SHAIK HUSSAIN (New name) HNo. 5-12/187/B/30, Gajulpet, Nirmal 504106 Telangana.

Place: Nirmal

Date: 19-08-2026

DECLARANT

**SHAIK ZAKIR HUSSAIN**

S/O SHAIK HUSSAIN

## నేడు (19, ఆగస్టు) ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా “ప్రజాజ్యోతి”లో ప్రత్యేక కథనం

### నాడు నెమ్మదిగా.. నేడు క్షణాల్లో..

### మారిపోయిన ఫోటోగ్రఫీ ప్రపంచం




**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఒకప్పుడు ఒక ఫోటో తీయాలంటే కెమెరా ముందు గంటల తరబడి కదలకుండా కూర్చోవాల్సి వచ్చేది. ఫోటో తీసిన వెంటనే అది చేతికి వచ్చేది కాదు. ఫిల్మ్ రోల్‌ను జాగ్రత్తగా డెవలప్‌మెంట్ చేయించి, ఫోటో ప్రింట్ అయ్యే వరకు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది.

కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. క్షణంలో ఫోటో.. క్షణంలోనే ప్రపంచం నలుమూలలకు పంపే సౌకర్యం. చేతిలోని చిన్న మొబైల్ ఫోన్‌నే కెమెరాగా మార్చేసిన సాంకేతిక విప్లవం ఇది. ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్‌లో లూయిస్ డాగ్యురే అభివృద్ధి చేసిన డాగ్యురోటైప్ ఫోటోగ్రఫీ ప్రక్రియ వివరాలను ప్రపంచానికి అందుబాటులోకి తీసుకువచ్చిన రోజును గుర్తుచేసుకుంటూ ఈ రోజును పాటిస్తున్నారు.

**అప్పట్లో ఫోటో అంటే ఓ జ్ఞాపకం...!**

పాత రోజుల్లో ఫోటోగ్రఫీ అంటే అందరికీ అందుబాటులో ఉండే విషయం కాదు. పెద్ద సైజు కెమెరాలు, గాజు ప్లేట్లు, ఫిల్మ్ రోల్స్, ప్రత్యేకమైన లెన్సులు, కెమికల్స్.. ఇలా ఎన్నో అవసరాలు ఉండేవి. స్టూడియోకు వెళ్లి ఫోటో దిగడం ఒక ప్రత్యేక సందర్భంగా భావించేవారు. ఫోటో స్టూడియోలో కెమెరా ముందు కూర్చునే సమయంలో ఫోటోగ్రాఫర్ చెప్పే మాటలు ఇప్పటికీ చాలామందికి గుర్తుండే ఉంటాయి. “కదలకుండా కూర్చోండి.. కళ్లను అటూ ఇటూ తిప్పకండి..” అంటూ జాగ్రత్తలు చెప్పేవారు. ఎందుకంటే అప్పటి కెమెరా సాంకేతికతలో చిన్న కదలిక కూడా ఫోటోను చెడగొట్టే అవకాశం ఉండేది. ముఖ్యంగా పెళ్లిళ్లు, పుట్టినరోజులు, కుటుంబ వేడుకలు, పాఠశాల కార్యక్రమాలు, రాజకీయ సభలు, సామాజిక కార్యక్రమాలు వంటి సందర్భాల్లో ఫోటోగ్రాఫర్‌కు ఎంతో ప్రాధాన్యం ఉండేది. ఒక ఫిల్మ్ రోల్‌లో పరిమిత సంఖ్యలోనే ఫోటోలు తీయగలిగేవారు. అందుకే ప్రతి క్లిక్ వెనుక ఒక ఆలోచన ఉండేది.

**ఫిల్మ్ రోల్ నుంచి డార్క్‌రూమ్ వరకు.....!!**

నాటి ఫోటోగ్రఫీలో ఫిల్మ్ రోల్‌కు ప్రత్యేక స్థానం ఉండేది. కెమెరాలో ఫిల్మ్ పెట్టి ఫోటోలు తీసిన తర్వాత దానిని జాగ్రత్తగా బయటకు తీసి డెవలప్ చేయాల్సి వచ్చేది. చీకటి గదిలో ప్రత్యేకమైన రసాయనాలతో ఫిల్మ్‌ను ప్రాసెస్ చేసి నెగెటివ్‌లను తయారు చేసేవారు. తర్వాత ఆ నెగెటివ్‌ల నుంచి ఫోటో పేపర్‌పై చిత్రాలను ముద్రించేవారు. ఒక ఫోటో అందంగా వచ్చిందా? ముఖాలు స్పష్టంగా ఉన్నాయా? ఎవరి కళ్లు మూసుకుపోయాయా? ఫోటోలో ఎవరైనా కదిలారా? అనే విషయం ఫోటో చేతికి వచ్చిన తర్వాతే తెలిసేది. అందుకే అప్పటి ఫోటోల్లో “ఎంచుకున్న క్షణం” విలువ ఎక్కువగా ఉండేది.

**నాటి ఫోటోగ్రాఫర్ ఓ కళాకారుడు.....!!!**

ఫోటోగ్రాఫర్‌కు కేవలం కెమెరా పట్టుకోవడం మాత్రమే కాదు.. వెలుతురు ఎలా ఉంది, వ్యక్తులు ఎక్కడ నిలబడాలి, బ్యాక్‌గ్రౌండ్ ఎలా ఉండాలి, కెమెరా కోణం ఎలా ఉండాలి అనే విషయాలపై మంచి అవగాహన అవసరం. అందుకే ఒక మంచి ఫోటోగ్రాఫర్‌ను కళాకారుడిగా భావించేవారు. ఒక్క ఫోటో కోసం సరైన క్షణం కోసం గంటల తరబడి వేచి చూసిన ఫోటోగ్రాఫర్లు ఎందరో. ఇప్పుడు చేతిలోనే కెమెరా..వచ్చింది .సాంకేతికత అభివృద్ధి చెందడంతో ఫోటోగ్రఫీ పూర్తిగా కొత్త రూపాన్ని సంతరించుకుంది. ఫిల్మ్ కెమెరాల స్థానంలో డిజిటల్ కెమెరాలు వచ్చాయి. తర్వాత మొబైల్ ఫోన్లలోనే అధునాతన కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు ఫోటో తీయడానికి ప్రత్యేకంగా స్టూడియోకు వెళ్లాల్సిన అవసరం లేదు. పుట్టినరోజు వేడుక అయినా.. ప్రకృతి అందాలు అయినా.. కుటుంబ సమ్మేళనం అయినా.. చేతిలో ఉన్న మొబైల్‌తోనే ఫోటో తీసుకోవచ్చు. తీసిన ఫోటోను వెంటనే చూసుకోవచ్చు. నచ్చకపోతే వెంటనే మరో ఫోటో తీయవచ్చు. ఎడిటింగ్ చేయవచ్చు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా క్షణాల్లో ప్రపంచానికి పంపవచ్చు.

**ఒక్క క్లిక్.. ఎన్నో అవకాశాలు..........!!!!**

నేటి డిజిటల్ కెమెరాలు, స్మార్ట్‌ఫోన్లు ఫోటోగ్రఫీకి ఎన్నో కొత్త అవకాశాలను తీసుకొచ్చాయి. పోర్ట్రెయిట్, వైడ్ యాంగిల్, నైట్ మోడ్, మాక్రో, స్లో మోషన్, టైమ్‌లాప్స్ వంటి అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. డ్రోన్లతో ఆకాశం నుంచి చిత్రాలు తీయడం, 360 డిగ్రీల కెమెరాలతో చుట్టూ ఉన్న దృశ్యాలను బంధించడం కూడా సాధ్యమైంది. తక్కువ వెలుతురులో కూడా నాణ్యమైన ఫోటోలు తీయగల సాంకేతికత అభివృద్ధి చెందింది.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో మరో కొత్త ప్రపంచం..!!!!!**

ఇక ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫోటోగ్రఫీలో మరో విప్లవానికి నాంది పలుకుతోంది. సాధారణ ఫోటోను మెరుగుపరచడం నుంచి బ్యాక్‌గ్రౌండ్ మార్చడం, వెలుతురు సరిచేయడం, పాత ఫోటోలను పునరుద్ధరించడం వరకు అనేక పనులు సులభమయ్యాయి. అయితే సాంకేతికత ఎంత పెరిగినా ఫోటోగ్రాఫర్ చూపు, అనుభవం, సృజనాత్మకతకు ప్రత్యేక స్థానం ఉంటుంది. కెమెరా క్షణాన్ని మాత్రమే బంధిస్తుంది.. కానీ ఆ క్షణంలో ఉన్న భావాన్ని గుర్తించి బంధించేది ఫోటోగ్రాఫర్ కళ. ఫోటో అంటే కేవలం చిత్రం కాదు.. చరిత్ర... ఒక పాత ఫోటోను చూసినప్పుడు అందులోని వ్యక్తులు మాత్రమే కనిపించరు. ఆ కాలం కనిపిస్తుంది. అప్పటి దుస్తులు, జీవన విధానం, ఇళ్లు, గ్రామాలు, పట్టణాలు, పండుగలు, కుటుంబ సంబంధాలు.. అన్నీ ఆ ఒక్క ఫోటోలో కనిపిస్తాయి.

అందుకే ఫోటోగ్రఫీ చరిత్రను భద్రపరిచే శక్తివంతమైన సాధనం. ఎన్నో చారిత్రక సంఘటనలకు ఫోటోలు నేటికీ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. కళ, విజ్ఞానం, జర్నలిజం, సామాజిక చరిత్ర.. ప్రతి రంగంలోనూ ఫోటోగ్రఫీకి ప్రత్యేక స్థానం ఏర్పడింది.

**నాడు జాగ్రత్తగా ఒక ఫోటో.. నేడు వేల ఫోటోలు...!!!!!!**

నాడు ఒక కుటుంబానికి కొన్ని పదుల ఫోటోలు ఉంటే అవే అమూల్యమైన జ్ఞాపకాలు. వాటిని ఆల్బమ్‌లో భద్రంగా పెట్టుకుని తరతరాలకు చూపించేవారు. ఇప్పుడు ఒక్క కార్యక్రమంలోనే వందలు, వేల ఫోటోలు తీస్తున్నారు. అయితే నాటి ఫోటోకు ఉన్న ప్రత్యేకత మాత్రం వేరు. ఎక్కువ ఫోటోలు ఉండటం కాదు.. విలువైన క్షణాన్ని శాశ్వతంగా నిలిపివేయడమే అసలైన ఫోటోగ్రఫీ. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పాత ఫిల్మ్ కెమెరా నుంచి నేటి స్మార్ట్‌ఫోన్ కెమెరా వరకు సాగిన ఈ ప్రయాణాన్ని ఒక్కసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సాంకేతికత మారినా.. ఫోటోగ్రఫీ లక్ష్యం మాత్రం మారలేదు. కాలం కరిగిపోయినా.. క్షణాలను జ్ఞాపకాలుగా మిగిల్చే శక్తి ఫోటోకే ఉంది. “కాలం గడిచిపోతుంది.. మనుషులు మారిపోతారు.. కానీ ఒక మంచి ఫోటో ఆ క్షణాన్ని ఎప్పటికీ మన కళ్ల ముందే నిలిపి ఉంచుతుంది.” ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రతి ఫోటోగ్రాఫర్‌కు, ఫోటోగ్రఫీని ప్రేమించే ప్రతి ఒక్కరికీ “ప్రజజ్యోతి” జాతీయ పత్రిక తరపున శుభాకాంక్షలు.

## పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ - కలెక్టరేట్లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18, (ప్రజాజ్యోతి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

ఈ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. అధికారులతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ, ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, సేవలను నిరంతరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొఘల్, కుతుబ్ షాహీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలను, బహుజనులను ఏకం చేసి పాపన్న గౌడ్ సైన్యాన్ని తయారు చేశారని అన్నారు. పాపన్న గౌడ్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. అందరం ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు అమరవేణి నర్సగౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటాలు గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో అందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఆయన తెగువ నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిఆర్ఓ రాథోడ్ రమేష్, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శంకర్, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం




- తనిఖీలలో 232 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 కార్లు, స్వాధీనం
- స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్ వెంకట నరసయ్య

**సోనాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల నియంత్రణ, ప్రజలతో పోలీసుల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా మంగళవారం సోనాల మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాలు మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని తెల్లవారుజామున నుండి నిర్వహించినట్లు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ఎన్ వెంకట నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 232 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 కార్లు, స్వాధీనం చేసుకున్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చిన ఒక కారును స్వాధీనం చేసుకొని, బి.ఎన్.ఎస్ సెక్షన్ 318(4) ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతం లో ప్రభుత్వ రాయితీ పి డి ఎస్ బియ్యాన్ని కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా అక్రమంగా తరలించడం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జిల్లాలో రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకొని చట్టాన్ని గౌరవించేలా జీవించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, గంజాయి సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, సరఫరా చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవిస్తున్న ఒక నిందితునిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత తెలియజేస్తూ కాలనీ మొత్తం కలిసికట్టుగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి నిందితుల వద్ద మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని తెలిపారు, నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు సిహెచ్ రమేష్, బి ప్రణయ్ కుమార్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు వి పురుషోత్తం, రమేష్, పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాసరలో ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

- బాసర మండల కేంద్రంలో త్వరలో విగ్రహ ప్రతిష్టాపన
- సర్పంచ్ వెంకటేష్ గౌడ్




**బాసర ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** బాసర మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటేష్ గౌడ్, బాసర మండల అధ్యక్షుడు లక్ష్మణరావు ఈవో ప్రసాద్ గౌడ్,కుల సంఘాల నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నూకం లింగారావు, కమిటీ సభ్యులు,వార్డు మెంబర్లు, గ్రామస్తులు కలిసి ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆశయాలు మన అందరికీ మార్గదర్శకంగా ఉండాలని స్మరించుకున్నారు. నిజాంల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు,వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాట యోధుడన్నారు. మండల కేంద్రంలో సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.జోహార్ సర్దార్ పాపన్న గౌడ్ అంటూ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయాల లక్ష్మణరావు, వీడీసీ అధ్యక్షులు నూకం లింగరావ్, గౌడ సంఘం సభ్యులు బాలరాజ్ గౌడ్, డా.సాయిగౌడ్, కిష్ట గౌడ్, జీవన్ గౌడ్, రాజా గౌడ్, సూరజ్ గౌడ్, కవిన్, కేతన్ గౌడ్.

## ఆరోగ్యం, క్రమశిక్షణ, అప్రమత్తతే వీఐపీ భద్రతకు బలం







- పీఎస్ఓలకు వీఐపీ భద్రతపై సంక్షిప్త శిక్షణ
- అప్రమత్తత, సమన్వయంతో విధులు నిర్వహించాలి
- సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** వీఐపీ భద్రతా విధుల్లో ఉన్న పీఎస్ఓలు అత్యంత అప్రమత్తతతో, క్రమశిక్షణతో, వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సీపీ ఆదేశాల మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పీఎస్ఓలకు వీఐపీ భద్రతా విధుల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, సమాచార మార్పిడి, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన తదితర అంశాలపై సంక్షిప్త శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పీఎస్ఓలకు ఆరోగ్యం, శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు, క్రమశిక్షణ, నిజాయితీ, విశ్వసనీయతతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం కలిగిన పీఎస్ఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతి, అక్రమ ప్రయోజనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజ నాల కోసం డబ్బులు తీసుకోవడం పూర్తిగా తప్పని తెలిపారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టిలో పోలీసులపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. వీఐపీ భద్రతలో అనూహ్య పరిస్థితులు ఎప్పుడు ఎదురవుతాయో ముందుగా చెప్పలేమని, అందువల్ల పీఎస్ఓలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరిసరాలను నిశితంగా పరిశీలించడం, పరిస్థితిని అంచనా వేయడం, తక్షణ నిర్ణయం తీసుకోవడం వంటి సామర్థ్యాలు పీఎస్ఓలకు అత్యంత ముఖ్యమన్నారు. పోలీస్ శాఖలో పొందిన శిక్షణ, అనుభవం పీఎస్ఓలకు ప్రత్యేక బలమని తెలిపారు. కవాతు సాధన, కృత్రిమ విన్యాసాలు, నిరంతర శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. విధి నిర్వహణ సమయంలో పరిసరాలను నిరంతరం గమనిస్తూ, అనుమానాస్పద కదలికలు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. వీఐపీ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సామాజిక మాధ్యమాల్లో అనధికారికంగా పంచుకోరాదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖా నియమావళికి అనుగుణంగా ప్రశాంతంగా, వేగంగా స్పందించాలని తెలిపారు. “వీఐపీ భద్రతలో ప్రతి క్షణం అప్రమత్తత, ప్రతి చర్యలో క్రమశిక్షణ, ప్రతి నిర్ణయంలో బాధ్యత ఉండాలి” అని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ఈ సంక్షిప్త శిక్షణలో భద్రతా విధులు, శారీరక దారుఢ్యం, అప్రమత్తత, సమాచార మార్పిడి, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, సమాచార గోప్యత, వృత్తి నైపుణ్యం తదితర అంశాలపై పీఎస్ఓలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, రమేష్, ఆర్ఐలు శేఖర్, దామోదర్, రమేష్, మల్లేశం, సీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి ఉత్పాదక పెంపుపై రైతులకు అవగాహన కల్పించిన ఏవో



**జన్నారం,ఆగస్ట్18(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం ధర్మారం గ్రామంలో మంగళవారం రోజున పత్తి ఉత్పాదక పెంపుపై మండల వ్యవసాయ అధికారి వీరన్న రైతులకు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఏవో వీరన్న మాట్లాడుతూ పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సరైన ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ చర్యలు మరియు పంట యజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. పత్తి ఉత్పాదక పెంపు, పంటలో సమతుల్య ఎరువుల వినియోగం మరియు శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. పత్తిలో అధిక దిగుబడితోపాటు నాణ్యమైన పత్తి ఉత్పత్తి సాధించేందుకు ప్రభుత్వం సూచించిన సాంకేతిక పద్ధతులను రైతులు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లవన్ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న పాఠశాల హెచ్‌ఎం - బొంగురాల గంగాధర్



**నేరడిగొండ, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొంగురాల గంగాధర్ తన ప్రత్యేక శైలితో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతిరోజూ ఉదయం పాఠశాలకు రాని విద్యార్థుల కోసం ఆయనే స్వయంగా గ్రామంలోకి వెళు_న్నారు. బడికి రాని పిల్లలను గుర్తించి, వారిని తన బైక్‌పై ఎక్కించుకుని సురక్షితంగా పాఠశాలకు తీసుకువస్తున్నారు. ఆయన ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఇలా చేస్తూ విద్యార్థులను బడికి రప్పిస్తుండటం పట్ల గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేయడమే కాకుండా, ఆయన నిబద్ధతను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గంగాధర్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతీ విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలనే మంచి ఉద్దేశంతోనే తాను ఈ బాధ్యతను తీసుకున్నానని తెలిపారు. చదువుకు ఏ ఒక్కరూ దూరం కాకూడదనే విద్యార్థులను స్వయంగా పాఠశాలకు తీసుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బీడీ కార్మికులకు జీవన భృతి అందించాలి



**సోనాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా బీడీ కార్మికులకు జీవన భృతి వెంటనే మంజూరు చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సెక్రెటరీ గొండ్ల భోజరాజ్ ముదిరాజ్, జుగ్నక్ మారుతి కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులు 2014 నుండి 2026 వరకు ఈపీఎఫ్ ఉన్నటువంటి బీడీ కార్మికులు దాదాపుగా 12 సంవత్సరాలు గడుస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి అందక ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత బీడీ కార్మికులకు 4000 రూపాయల జీవన భృతి ఇస్తామని చెప్పడం జరిగింది కానీ దానిని అమలు చేయడం లేదు కాబట్టి దానిని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని, అదేవిధంగా 2014 కటప్ డే తొలగించి, ప్యాకర్, టేకేదారులు, శేఖర్లు, బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్కరికి బీడీ పెన్షన్ మంజూరు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు గణేష్, తుడసంభీమ్రావు, యంత్రం ధర్మన్న, దిక్కు శోభ, లంక కళ్యాణి, మారిశెట్టి శ్రీనివాస్, బాలే ప్రవీణ్, మార్చెట్టి శ్రీకాంత్, చక్రి, శివాజీ, బండారి పోతన్న, అదేవిధంగా బీడీ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ
- ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందంతో భేటీ



**మంచిర్యాల, 18,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న హామీల అమలుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర బొగ్గు శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్‌లోని ఉప ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల మనుగడ కోసం నూతన బొగ్గు గనులను ప్రారంభించడం, మెడికల్ బోర్డు సమస్య, మారుపేర్ల మార్పు సమస్య, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ, సొంత ఇంటి కల సాకారం, సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా ప్రకటించడం, అధికారులకు సంబంధించిన పీఆర్‌పీ సమస్య, సింగరేణి యాజమాన్యంతో ఐఆర్ సమావేశం ఏర్పాటు తదితర అంశాలను ఐఎన్‌టీయూసీ నాయకులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్మికులకు ఇచ్చిన హామీలను కాలపరిమితిలోగా అమలు చేయడంతో పాటు, సింగరేణి సంస్థలో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం ప్రస్తావించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వీలైనంత త్వరగా ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, సింగరేణి యాజమాన్యం, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఒక్కొక్క సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం ప్రభుత్వంతో చర్చిస్తూ, కార్మికులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తుందని డా.బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్ పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు పాలమూరు నుంచి భారీ తరలింపు

- హైదరాబాద్‌కు తరలివెళ్లిన గౌడ సంఘాల నాయకులు, ప్రతినిధులు

మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి గౌడ సమాజం పెద్ద ఎత్తున తరలివెళ్లింది. ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన పాలమూరు ఉమ్మడి జిల్లా నుంచి గౌడ సంఘాల నాయకులు, ప్రతినిధులు, కల్లుగీత





కార్మిక సంఘాల నాయకులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు బయలుదేరారు.
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పాలమూరు నుంచి భారీగా తరలివెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించనున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు.

# కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

మహబూబ్‌నగర్ జిల్లా పి.ఏ.సి సమావేశంలో నాయకుల నిర్ణయం

మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయించారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా పి.ఏ.సి సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ఏఐసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అనిరుధ్, నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్ శివారెడ్డి తదితరులు



హాజరయ్యారు. అలాగే జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు పసుల రాజు, జిల్లా మైనారిటీ చైర్మన్ ఫయాజ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆవేజ్, ఓబీసీ చైర్మన్ తిరుపతయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ సంస్థాగత పరిస్థితి, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం, నాయకులు–కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రతి గ్రామం, ప్రతి మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఐక్యత, సమన్వయం, ప్రజా సేవే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే విధంగా పి.ఏ.సి సమావేశం కొనసాగింది.

# పాపన్న గౌడ్‌ను ఒక వర్గానికే పరిమితం చేయొద్దు

- ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, ఆయనను ఒక వర్గానికే పరిమితం చేయడం సరికాదని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తన హయాంలో ప్రతి జిల్లా, పట్టణ కేంద్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థలంతో పాటు రూ.3



కోట్ల నిధులను తన హయాంలో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం ఆ ప్రక్రియను కొనసాగిస్తూ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడిగా ఆయనను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజల కోసం పోరాడిన అనేక మంది మహనీయుల త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును ఒక జిల్లాకు పెట్టనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేస్తూ.. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆ విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

మహబూబ్‌నగర్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించడంతో పాటు పేదింటి ఆడపిల్లల వివాహాలకు తులం బంగారం అందించాలని మాజీ మంత్రి విరస నొల్ల శ్రీనివాస్





గౌడ్ డిమాండ్ చేశారు. పథకాల కొనసాగింపును కోరుతూ తెలంగాణ కూడలిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా అండగా ఉండాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామని, మహిళలపై వేధింపులు, అత్యాచారాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. బాలికలకు నాణ్యమైన విద్య అందించేందుకు గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నమ్మి ప్రజలు ఓటు వేశారని, అయితే ఆ హామీని ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని నిలిపివేశారని, రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో రైతులు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు బీమా అందని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయకుండా కోర్టు కేసును సాకుగా చూపుతున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. న్యాయపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటం నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి, ఈ అంశంపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని మంత్రి ప్రకటించడం తమ పోరాటానికి ఫలితమని పేర్కొన్నారు.
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించడంతో పాటు తులం బంగారం ఇవ్వాలని, మహిళలకు పెంచిన పెన్షన్ అమలు చేయాలని, విద్యార్థినులకు స్కూటీలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, గర్భిణులకు కేసీఆర్ కిట్, రైతులకు రైతు బీమా పథకాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందో యువతకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.
కొత్త సంక్షేమ పథకాలు అమలు చేయకుండా, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిలిపివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను రద్దు చేస్తే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని గతంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందించేందుకు ట్యాంకులు, ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం కనీసం తాగునీటిని శుద్ధి చేసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. ప్రజలు జాగ్రత్తమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోతే భవిష్యత్‌లో పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మహబూబ్‌నగర్ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెహమాన్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్, లక్ష్మయ్య, గణేష్, రవికిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఖలీమ్, శ్రీను నాయక్, సిద్దికీ, జహంగీర్, శ్రీశైలం, కార్పొరేటర్లు జ్యోతి, లక్ష్మి, కుర్వ సత్యం, హైందవి, మీరాబాయి, మధుమోహన్, నవకాంత్, ఈశ్వరయ్య, శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న:కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఆగస్టు 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గద్వాల





శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ, సాహసవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘలులు,గోల్కొండ నవాబుల పాలనను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగుర వేసిన గొప్ప వీరుడని అన్నారు. పాపన్న గౌడ్ కేవలం వీరయోధుడే కాకుండా సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప సమాజ సంస్కర్త అని కొనియాడారు.సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.పేదల కోసం ఆయన చేసిన త్యాగం,అన్యాయ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,మొఘల్ సామ్రాజ్యం,నిజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అచంచల ధైర్యసాహసాలతో పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.
బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అర్పించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.సమానత్వం, ఆత్మగౌరవం, న్యాయం కోసం ఆయన శాశ్వత ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.పాపన్న జయంతి సందర్భంగా ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి తరానికీ గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్,జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్,మాజీ ఎంపీపీ విజయ్,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,మాజీ కౌన్సిలర్లు తుమ్మల నరసింహులు యాదవ్,మురళి,నాయకులు వీరన్న గౌడ్,వెంకన్న గౌడ్,గంగాధర్ గౌడ్,మైలగడ్డ చంద్రశేఖర్,ప్రభాకర్ గౌడ్,వెంకటన్న గౌడ్,యుగంధర్ గౌడ్, నరేష్ గౌడ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు,గౌడ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ఆపే కుట్ర చేస్తే ఊరుకోం: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):
ఆడబిడ్డల ఆర్థిక భరోసా, ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ కుట్రలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'కదనభేరి' పేరిట రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలిచాయని నిరంజన్‌రెడ్డి అన్నారు. బాల్యవివాహాలను నిరోధించడంతో పాటు పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాలను ప్రారంభించిందని పేర్కొన్నారు. 2014లో రూ.51,116తో ప్రారంభించి ఆ మొత్తాన్ని రూ.1,00,116కు పెంచినట్లు తెలిపారు. 2014 నుంచి 2023 వరకు సుమారు 13.50 లక్షల మందికి రూ.14 వేల కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు.

**తులం బంగారం హామీ ఏమైంది?**

కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు.



పథకాల కొనసాగింపుపై కోర్టు పరిణామాల్లో ప్రభుత్వం స్పందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. పథకాలను దశలవారీగా నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. 2024–25లో 1.58 లక్షల మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చగా, 2025–26లో ఆ సంఖ్య సుమారు 86 వేలకు తగ్గిందని ఆయన పేర్కొన్నారు. పథకాలను యథావిధిగా కొనసాగించడంతో పాటు కేసీఆర్ కిట్, రైతుబీమా పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

**పెంచుతామన్న ఆసరా పింఛన్లు ఏవి?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఆసరా పింఛన్లను రూ.4 వేలకు పెంచుతామని, దివ్యాంగులకు రూ.6 వేలు, ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు హామీలను అమలు చేయాలని, ఇప్పటివరకు బకాయి ఉన్న మొత్తాన్ని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో సంక్షేమానికి పెద్దపీట వేశామని, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాలకు పింఛన్లు అందించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమం క్షీణించిందని విమర్శించారు.

**సాగునీటి విషయంలోనూ నిర్లక్ష్యం**

రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ తెలంగాణ రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**నిరసనలకు అనుమతి నిరాకరించడం సరికాదు**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే, నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని నిరంజన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నిరసన కార్యక్రమానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం సరికాదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేసే అధికారులను గుర్తుపెట్టుకుంటామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 'కదనభేరి' కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలకు నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, కె.మాణిక్యం, మహిళా సర్పంచులు శోభ, పద్మ, రాజమ్మ, నందిమల్ల శారద, నాగమ్మ, షమీం, పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

మహబూబ్‌నగర్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి, బడుగు బలహీన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం కృషి చేసిన మహనీయుడు సర్వాయి పాపన్న గౌడ్ అని



జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు, ఆత్మగౌరవం కల్పించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆయన ధైర్యసాహసాలు, ప్రజల కోసం సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సాధన కోసం పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, ధైర్యసాహసాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు బీసీ సమాజ్ ఘన నివాళి

మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బీసీ సమాజ్, బీసీ జేఏసీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీలోని గ్రీన్‌బెల్ట్ కాలనీ సమీపంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్, బీసీ జేఏసీ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడని, ప్రజల కోసం నిలబడిన ప్రజా నాయకుడని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని అందించిన పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్, బీసీ జేఏసీ నాయకులు సారంగి లక్ష్మీ కాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బంద్రవల్లి మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహం తొలగింపు.. ఉద్యమకారుల అరెస్టులు!

– ఇదేనా ప్రజాస్వామ్యం? – అక్రమ అరెస్టులపై నాగుర్ల ఫైర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల గొంతు నొక్కేలా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే, ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని భారీగా పోలీసు బలగాలను మోహరించి తొలగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విగ్రహం తొలగింపుతో పాటు అర్ధరాత్రి వేళ తెలంగాణ ఉద్యమకారులను ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను గౌరవించాల్సిన ప్రభుత్వం వారి నిరసన హక్కును అణచివేయడం తగదన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఎందుకు తొలగించారో ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదన్నారు. అరెస్టు చేసిన తెలంగాణ ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం కోసం, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నాగుర్ల వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం అణచివేత ధోరణిని విడనాడి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన హితవు పలికారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు

ప్రజాస్వామ్యక వ్యవస్థలో ఒక బ్లాక్ డే



**నర్సంపేట ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కూల్చడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక బ్లాక్ డే అని చెప్పొచ్చు. నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహానేత విగ్రహాన్ని తొలగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. విగ్రహాన్ని తొలగించినంతమాత్రాన ప్రజల గుండెల్లో ఉన్న ఉద్యమ ప్రజానాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి రూపాన్ని ప్రజల గుండెల్లో తొలగించగలరా? నర్సంపేట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహానేత జ్ఞాపకార్థం ప్రజల అభిమానంతో ప్రతిష్టించిన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి వేళ అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి తొలగించడం అత్యంత దుర్మార్గమైన, హేయమైన,అప్రజాస్వామిక చర్య. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, విగ్రహాన్ని తొలగించి పుట్టినరోజు పండుగలు జరుపుకుంటూ పైశాచిక ఆనందం పొందుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనుచరగణం అడుగులకు మడుగులు ఒత్తుతున్న అధికార యంత్రాం గాన్ని నర్సంపేట నియోజకవర్గ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలంతా చూస్తున్నారు. ప్రజా నాయకుడు భౌతికంగా మన మధ్య లేకున్నా మా నాయకుడు విగ్రహాన్ని మేము ప్రతిష్టిస్తే మీకెందుకంత భయం.స్థానిక ఎమ్మెల్యేగా మీరు విగ్రహ ప్రతిష్టాపనకు సహకరిస్తే మీ హుందాతనము,మీ గౌరవము మరింత పెరిగేది కదా!ఇకనైనా బుద్ధి తెచ్చుకొని పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని కోరుకుంటున్నాం.అమర్ రహే – పెద్ది సుదర్శన్ రెడ్డి అన్న. జోహార్ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్న,18 వ వార్డు కౌన్సిలర్ దుమ్మడి సంతోష్ రమ్య, తెలంగాణ ఉద్యమ నాయకురాలు దారా రమాదేవి, మాజీ కౌన్సిలర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ నాయిని సునీత, నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ వాసం కరుణ, వెల్దండి స్వరూప, ఇస్రం స్వాతి వడ్లకొండ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో విగ్రహ ప్రతిష్టాపనకు నాగుర్లకు ఆహ్వానం



**నడికూడ, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి):** చర్లపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మీ సమేత భువనేశ్వర స్వామి, బొడ్రాయి, పోచమ్మ, పోతరాజు, మారెమ్మతల్లి, మానసాదేవి (నాగదేవత) ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లును గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. శ్రావణ శుద్ధ నవమి నుంచి ఏకాదశి వరకు ఈ నెల 23వ తేదీ వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిరెడ్డి, వార్డు సభ్యులు దేవేందర్, కిషన్, యెకేష్, రాకేష్, కుమార్, సంపత్, తిరుపతి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహా కార సంఘ కమిటీని సన్మానించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి రాయపర్తి ఆగస్టు 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘము (మత్స్య పారిశ్రామిక సహకార సంఘం) సర్పంచ్ గా బాధ అశోక్, ఉప సర్పంచ్ గొడుగు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని రంజిత్ లను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శాలువతో సన్మానించి, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, బొమ్మినేని సురేందర్ రెడ్డి, చిర్ర బిక్షపతి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని కొమురయ్య, పోతర్ల సమ్మయ్య, బాధ సుధాకర్, బాధ రవి, బోయిని దేవేందర్, కోలా లక్ష్మణ్ ఈర్ల తీర్మాల్, బాధ ప్రభాకర్ బాధ బిక్షపతికోలా పున్నం తదితరులు పాల్గొన్నారూ.

# విద్యుత్ ఉద్యోగుల ఛలో విద్యుత్ సౌధ మహా ధర్నా విజయవంతం చేయండి

ములుగు జిల్లా చైర్మన్ కన్నూరి రంగారావు, సెక్రెటరీ జనరల్ గుర్రం ఉదయ భాస్కర్ పిలుపు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై విద్యుత్ ఉద్యోగుల ఛలో విద్యుత్ సౌధ – మహా ధర్నా కార్యక్రమం 19 బుధవారం ఉదయం 11 గంటలకు విజయవంతం చేయాలని ములుగు జిల్లా చైర్మన్ కన్నూరి రంగారావు,సెక్రెటరీ జనరల్ గుర్రం ఉదయ భాస్కర్,కన్వీనర్ రాజు కన్నా,కో కన్వీనర్ ఎన్.వేణు గోపాల్ లు పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం ములుగు విద్యుత్ డిఈ కార్యాలయం ముందు వాల్ పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ కేంద్ర నాయకత్వం విద్యుత్ సౌదా ముందు బుధవారం ఉదయం 11 గంటలకు తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి యూనియన్లకు, అసోసియేషన్లకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.వారి డిమాండ్లు 1)ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు సంబంధించిన పిఆర్సీ 2026 వేతన సవరణ కమిటీని ఏర్పాటు చేయాలి.2)యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని బొగ్గు హ్యాండ్లింగ్ ప్లాంట్,యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఓఅండ్ఎం కార్య కలాపాలను సమగ్రంగా ఔట్ సోర్సింగ్ చేయడాన్ని ఉపసంహ రించాలి. 3)ఆర్టిజన్లకు ఏపిఎస్ ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి.అన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూ షన్ వర్కర్లను ఆర్టిజన్లుగా అబ్జర్వ్ చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలి. 4) 1999 నుండి 2004 మధ్య నియ మించబడిన ఉద్యోగులకు జిపిఎఫ్,పెన్షన్ సౌకర్యం కల్పించాలి. 5)ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అన్నికేడర్లలో నియామకాలు చేపట్టాలి.6)మహారాష్ట్ర మోడల్ ప్రకారం రైతుడిస్కం ను ఏర్పాటు చేయాలి. 7) సీలింగ్ పరిమితి లేకుండా ఈపిఎఫ్ ఉద్యోగులకు యాజమాన్య వాటా చెల్లించాలి. 8)అన్ని కేడర్లలో ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి. 9)టిజి ట్రాన్స్ కో,టిజి డిస్కంలలో సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేషన్ కోసం పోస్టులను మంజూరు చేసి నూతన నియామకాలు చేపట్టాలి. 10)జిపిఎఫ్ పెన్షనర్లతో సమానంగా ఈపిఎఫ్,రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలి.11)2022 వేతన సవరణ లోని పేస్కేల్స్ లో ఉన్న లోపాలను సరిచేయాలి.12) సాధారణ బదిలీలు చేపట్టాలి.13) జెన్కో లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలి.14) ట్రాన్స్ మిషన్,డిస్ట్రిబ్యూ షన్ నెట్వర్క్ ను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు.విద్యుత్ ఉద్యోగుల ఐక్యత వర్థిల్లాలి–టిజిపిఈ జేఏసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బి.కృష్ణారావు,ఎ.వెంకట్ రెడ్డి ఎస్కే జహురుద్దీన్, డి.రామచంద్రయ్య, ఎం.వేణు,ఎం.శ్రవణ్ కుమార్,ఎస్. రమేష్, రాజు, నాగేశ్వరావు,వివిధ సంఘాల విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను దత్తత తీసుకోవాలి






– నాటడమే కాదు.. వాటి సంరక్షణే ముఖ్యం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఒక్కొక్కరు ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మంగళవారం కాకతీయ వైద్య కళాశాల (కేఎంసీ) పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ (వన మహోత్సవం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలన్నారు. వైద్య విద్యార్థులు తమ ఐదేళ్ల చదువు పూర్తయ్యే నాటికి తాము దత్తత తీసుకున్న మొక్క కూడా పెద్దదిగా ఎదిగేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించి బతికించడం అంతకంటే ముఖ్యమన్నారు.

కళాశాల ప్రాంగణం భవిష్యత్తులో నగరానికి కీలకమైన గ్రీన్ స్పేస్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. నాటిన మొక్కలను కనీసం వచ్చే ఏడాది వరకు జాగ్రత్తగా సంరక్షిస్తే వాటి మనుగడ శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డా. కస్తూరి శ్రీధర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కేఎంసీ ప్రిన్సిపాల్ డా. మోహన్‌దాస్, ప్రొఫెసర్లు, వైద్యులు, అటవీ శాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం





– ఆయన పోరాటాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

– ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుల, మత వివక్షలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమసమాజ స్థాపనకు పాపన్న గౌడ్ బాటలు వేశారని తెలిపారు. అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాట స్ఫూర్తి గొప్పదన్నారు. నగరంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పాపన్న గౌడ్ ధైర్యంగా పోరాడారని పేర్కొన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ఫలాలు అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

– కాంగ్రెస్ పార్టీ అభిమానుల రక్తదానం – రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం









**రాయపర్తి ఆగస్టు 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో టిపీసీసీ వైస్ పెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుక లను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ శ్రేణులు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ–రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సంబరాలు నిర్వహిం చారు. అనంతరం రుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఝాన్సీ రాజేందర్ రెడ్డి జీవితం,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తర్వాత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరానీ ఏర్పాటు చేయగా అభిమానులు, పాల్గొని రక్తదానం చేసి తన అభిమాన నేతపై అభిమానాన్ని చాటుకున్నారు. మహా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి జీవితం నిలువెత్తు నిదర్శన మని, నాలుగు దశాబ్దాలుగా వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టా రని, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఝాన్సీ రాజేం దర్ రెడ్డి కుటుంబంతోనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ జన్మదిన వేడుకల్లో.. తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, రాగన్న కూడా మాజీ సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు జగన్నాథపల్లి అశోక్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లానాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**నెక్కొండ, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** నెక్కొండలోని సర్దార్ సర్వాయి పాపన్న సెంటర్‌లో ఆయన 376వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ, నెక్కొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.?ముందుగా నాయకులు పాపన్న విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బహుజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న అని పలువురు గుర్తుచేసుకున్నారు. ఈ వేడుకల్లో గౌడ సంఘం ప్రతినిధులు తాళ్లపల్లి చెన్నకేశవులు, కక్కెర్ల నాగయ్య, పలుసం పూర్ణచందర్, కారింగుల సురేష్, గీరగాని శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, యాదగిరి, ఐలయ్య, భాస్కర్, సుధాకర్, సాంబయ్య, వెంకట్, ధర్మయ్య, కొమురయ్య, రాజేందర్, సారయ్య, సుధీర్, అనిల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వై.సతీష్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన సుమన్ రెడ్డి





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యపై తప్పుడు ప్రచారాలు చేస్తూ,అభివృద్ధి ఓర్వలేక సూర్యపై క్రికెట్ బెట్టింగులని తప్పుడు ఆరోపణలు,వారికి సహకరించిన ఎస్పీపై తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పెయిడ్ ఆర్టిస్ట్ వై. సతీష్ రెడ్డిపై యూత్ కాంగ్రెస్ ములుగు నియోజక వర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం ములుగు ఎస్పికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సుమన్ రెడ్డి మాట్లాడుతూ..ఖబడ్దార్ గుంటూరు సతీష్ రెడ్డి,మా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యపై తప్పుడు ప్రచారం,తప్పుడు కూతలు కూస్తే నాలుక చీరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నాంపల్లి సుమన్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభి నయచారి,కౌన్సిలర్ కేశెట్టి నవీన్,జిల్లా యూత్ నాయకులు కాసర్ల రాజు, బండి రమేష్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి బండ్‌పై బ్యాటరీ వెహికల్ సేవలు

సందర్శకుల సౌకర్యార్థం అందుబాటులోకి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):** భద్రకాళి బండ్‌పై సందర్శకుల సౌకర్యార్థం బ్యాటరీ వెహికల్ సేవలు మంగళవారం అందుబాటులోకి వచ్చాయి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్‌ను ప్రారంభించారు.అనంతరం కుడా సీపీఓ అజిత్‌రెడ్డి వాహనాన్ని నడపగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, అధికారులు బండ్‌పై బ్యాటరీ వాహనంలో ప్రయాణించారు.కెనరా బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన బ్యాటరీ వెహికల్‌ను కుడాకు అందజేయడంతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమంలో కుడా ఈఈ భీమ్‌రావు, కెనరా బ్యాంకు అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## రైతు బీమా కొనసాగించాలి

ఆర్ఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు



**పరకాల, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి) :** రైతు బీమా పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు కోరారు. మంగళవారం పరకాలలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్రను కలిసి రైతుల ఆందోళనలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ రైతు కుటుంబాలకు రైతు బీమా ఎంతో భరోసానిస్తుందని, కుటుంబానికి ఆధారమైన రైతుకు అనుకోని ప్రమాదం జరిగితే బీమా లేకపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని తెలిపారు. అర్హులైన రైతులందరికీ బీమా రక్షణ కల్పించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని కోరారు.రైతు బీమా విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని కిషన్‌రావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పరకాల ఏడిఏ అభిలాష్ వర్మ నడికూడ జైసింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు చౌల రామారావు, నాగూర్ల రాజీరు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలి

- భూ కబ్జాదారులు, రౌడీషీటర్ల పై నిరంతర నిఘా
- మహిళలు, విద్యార్థిను ల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత
- వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు
- ఫిర్యాదులపై తక్షణ స్పందన.. బాధితుల ఇళ్లకు వెళ్లి కేసులు నమోదు, స్టేషన్ల చుట్టూ తిరిగే అవసరం లేదు.
- రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పోలీసింగ్ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



తుంగతుర్తి, ఆగస్టు 18,(ప్రజా జ్యోతి): నేరాల నియంత్రణలో అప్రమత్తతో పాటు ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ నర్సింహ సూచించారు. వార్షిక తనిఖీ లలో భాగంగా తుంగతుర్తి పోలీస్ సర్కిల్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ నర్సింహ మంగళవారం క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లోని అన్ని విభాగాలను పరిశీలించి స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ కు ప్రజలకు న్యాయం అందించే తొలి కేంద్రంగా ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. పిర్యాదులు, కేసులు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలనీ అన్నారు.బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం ప్రాథమిక విధి, బాధ్యత అన్నారు. ముఖ్యంగా మహిళల, విద్యార్థి నుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు సరికొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి ఏదైనా ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు నేరుగా బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. అక్కడికక్కడే కేసులు నమోదు చేసి తక్షణ సహాయం అందిస్తుండడంతో బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా,
వారి ఇంటి వద్దకే పోలీసు సేవలను చేర వేస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే రౌడీషీటర్లు, భూకబ్జాదారులు, గంజాయి స్మగ్లర్లు చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై పూర్తిస్థాయి నిఘా పెట్టినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలోని కొన్ని సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు.



ప్రశాంత వాతావరణం కలిగిన గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందితో సమన్వయం పెంచుకుంటూ సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో
బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్న కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ ఎస్సెలు క్రాంతి కుమార్, వీరన్న, నాగరాజు, ఆర్ఎస్సై అఖిల్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పై మోడీ ఫోటో లేదంటూ బిజెపి నిరసన

మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన రేషన్ కార్డుల పై ప్రధానమంత్రి మోడీ ఫోటో లేకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం
భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ 1టౌన్ అధ్యక్షుడు బంటుగిరి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్డీఓ ముందు బిజెపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై దేశ ప్రధాని నరేంద్ర మోదీఫోటో లేకపోవడం తీవ్ర విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత కింద తెలంగాణ రాష్టంలో కోటి మందికి గరీబ్ కళ్యాణ్



యోజన పథకం ద్వారా ఉచితం గా 5 కేజీల బియ్యాన్ని కేంద్రం ఇస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ ఇచ్చి ప్రచార ఆర్భటం చేస్తూ తామే ఇస్తున్నాం అన్నట్లు ప్రజలను ప్రలోబాలకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వము ఏర్పడి 30 నెలలు అయినప్పటికీ రాష్ట్రం లో ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేంద్రం ఇచ్చిన 3కోట్ల 76 లక్షల నిధులతో మాత్రమే అభివృద్ధి చేస్తూన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులు ఖర్చు చేయడం లేదని,కేంద్రం సొమ్ముతో రాష్ట్రములో సోకులు సరికాదు అని బీజేపీ నాయకులు అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ రమణారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 1టౌన్ పట్టణ ప్రధాన కార్యదర్శి లుకొంగరి వెంకటరమణ మూల రాజిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి,సీనియర్ నాయకులు బంటు సైదులు, కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి,కొండేటి సరిత,జానాబాయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బంటు యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెలుగు నాగరాజు, లక్ష్మారెడ్డి,మంద శివ, మొదాలా అశోక్, గొనె కవిత రెడ్డి, మండల సోములు, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు ఇందిరా, ఉబ్బపల్లి నంద,చిలుకూరి శ్యామ్, తదితరులుపాల్గొన్నారు.

## నార్కెట్‌పల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

నార్కట్ పల్లి; ఆగస్టు 18;( ప్రజాజ్యోతి)
నార్కెట్‌పల్లి: పట్టణంలో ఆశోక్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని



ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

నకిరేకల్, ఆగస్టు 18: ప్రజా జ్యోతి
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్దార్ పాపన్న గౌడ్ ధైర్యసాహసాలను, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడిగా



డిగా పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయాలే స్ఫూర్తి..

### శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యం
### సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న
### శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి: జిల్లా ఎస్పీ నరసింహ

తుంగతుర్తి, ఆగస్టు 18,(ప్రజా జ్యోతి): సామాజిక వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సామాజిక న్యాయం, ప్రజల సంక్షేమం వంటి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సోదరభావంతో తుందని తెలిపారు.
సర్వాయి పాపన్న ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో తుంగతుర్తి మద్దిరాల



సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొని డీఎస్పీ ప్రసన్నకుమార్,గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సర్వాయి పాపన్న చూపిన ధైర్యం, సమానత్వం, మెలగాలని సూచించారు.
సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలు పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగినప్పుడే సమాజంలో ప్రశాంత వాతావరణం ఏర్పడు నూతనకల్ ఎస్సెలు క్రాంతి కుమార్, వీరన్న, నాగరాజు గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్,శ్రీనివాస్, గుండగాని అంజయ్య, తొట్ల సుధాకర్, వెంకట్ నారాయణ, శ్రీను మల్లయ్య పాల్గొని సర్వాయి పాపన్నకు నివాళులర్పించారు.

## పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను తక్షణమే ప్రారంభించాలి – బిఆర్ఎస్వీ డిమాండ్

దేవరకొండ,పి ఏ పల్లి, ఆగస్టు 18, ( ప్రజా జ్యోతి) :
పీఏ పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌ను విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రారంభించాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజక వర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం



ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ హాస్టల్ తెరుచుకోకపోవడం తీవ్ర విచారకరమన్నారు.మంగళవారం పీఏ పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హాస్టల్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే మోడల్ స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
అధికారుల బాధ్యతారాహిత్యం విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారిందని మండిపడ్డారు.సంబంధిత విద్యాశాఖ అధికారులు ఇకనైనా తమ నిర్లక్ష్యాన్ని వీడి, రాబోయే రెండు రోజుల్లోగా పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన హెచ్చరించారు. ఒకవేళ నిర్ణీత గడువులోగా హాస్టల్ తెరవని పక్షంలో, విద్యార్థులు మరియు తల్లిదండ్రులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు మరియు ధర్నాలు చేపడతామని బొడ్డుపల్లి కృష్ణ విద్యాశాఖను హెచ్చరించారు.

## సాంస్కృతిక కార్యక్రమాలలో బంగారు పతకం సాధించిన స్వేచ్ఛ

మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలోని బకల్వాడ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని డి స్వేచ్ఛ సాంస్కృతిక కార్యక్రమాలలో తన ప్రతిభను చాటి బంగారు పథకాన్ని సాధించింది.
80వ, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడలో జ్యోతిబాపూలే భవన్ లో నిర్వహించిన, పాటతో ఒక పూట కార్యక్రమంలో భాగంగా



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని నగదు బహుమతి, ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. అదేవిధంగాహైదరాబాదులో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సంస్కృతిక కళా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం ను అందుకోవడం జరిగింది. మంగళవారం పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వేచ్ఛను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ చదువుతోపాటు తమకిష్టమైన సాంస్కృతిక అంశాలను, ఇష్టమైన ఆటలను ఎంచుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ కర్నాటి శీను, తలకోన శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ ఖాన్,వెంకయ్య, బచ్చలకూరి సైదులు, వంగ సైదులు, పద్మావతి, పద్మజ,శ్రీదేవి గిరిజ,భాను,అనిత, సునీత,రహీం,సైదా నాయక్,చిన్నయ్య, శివ, మక్ల,నాగరాజు, యాదగిరి రెడ్డి లు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలి

### సస్పెండ్ చేసి, ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి విద్యార్థి సంఘాల డిమాండ్

దేవరకొండ, ఆగస్టు 18, ( ప్రజా జ్యోతి) : దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న విద్యాబుద్ధులు నేర్పించాల్సిన లెక్చరర్ ఇలా విద్యార్థినుల భద్రతకు భంగం కలిగించేలా వ్యవహరించడం రదృష్టకరమన్నారు.ఇలాంటి బాధ్యత వహించాల్సిన విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించాలని,



భాస్కర్, విద్యార్థినుల పట్ల అసభ్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం బిఆర్ఎస్వి, ఏబీవీపీ మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, వారిపై లెక్చరర్ భాస్కర్‌ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలి.ఈ ఘటనపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తేవాలి.లెక్చరర్‌పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.కళాశాలలో విద్యార్థినులకు పూర్తి స్థాయి సురక్షితమైన వాతావరణం కల్పించాలి.కళాశాలల్లో విద్యార్థినుల రక్షణకు లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఏబీవీపీ నాయకులు గోపీచంద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బుడిగ వెంకటేష్, ముదిగొండ హరిదాస్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్యాలలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష

చిట్యాల: ఆగస్టు 18 ప్రజా జ్యోతి.;
చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.
ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత తదితర అంశాలపై చర్చించారు.
అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అడవి దేవులపల్లి కి యధావిధిగా బస్సులు నడపాలంటూ...!

### ఆర్టీసీ అధికారికి ప్రయాణికుల వినతి

మిర్యాలగూడ,ఆగస్టు 18, ( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి అడవిదేవులపల్లి గ్రామానికి యధావిధిగా ఉదయం 8:00 గంటలకు తప్పనిసరిగా బస్సు నడపాలని కోరుతూ ప్రయాణికులు మంగళవారం ఉదయం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా మిర్యాలగూడ నుంచి అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8 గంటలకు బస్సు నడిపే వారని ఇటీవల బస్సు నడిపే సమయాన్ని ఉదయం 8:30 నిమిషాలకు మార్చారని, తద్వారా విద్యార్థులు,ఉపాధ్యాయులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సు నడిపితే మండల పరిధిలోని పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి చేరుతారని, ఒత్తిడి ఉందని సాకు చెప్పి బస్సు నడిచే వేళలు మార్చడం సరికాదని వాపోయారు.అదేవిధంగా అడవిదేవులపల్లి మండల కేంద్రం నుంచి ప్రతి రోజు నడిచే విధంగా సాయంత్రం 4 :20 గంటల వరకు మిర్యాలగూడకు బస్సు నడిచే విధంగా చూడాలని మార్పులు చేసి ఇబ్బందులకు గురి చేయవద్దని వారు అధికారులను కోరుతున్నారు.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని బస్సు వేళల్లో చేసిన మార్పులను ఉపసంహ రించుకొని,యధావిధిగా అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సులు నడిపించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.



## నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం

**పోలీస్ (కానిస్టేబుల్ / సబ్ - ఇన్స్పెక్టర్) ఉచిత శిక్షణ కార్యక్రమం: పోలీస్ కమీషనర్ వెల్లడి**



**నిజామాబాద్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 18:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో గల నిరుద్యోగ యువతి , యువకులకు అర్హత కలిగిన అభ్యర్థులకు తెలంగాణ పోలీస్ శాఖ నియామకాలకు ఉపయోగపడే విధంగా ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంద ని గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య ఐ.పి.యస్., గారు తెలియజేశారు.

**ముఖ్య వివరాలు:**

**1. దరఖాస్తు విధానం:**
అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అందించబడే ( గూగుల్ ఫామ్ లింక్ )లింక్ క్యూ ఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు ఫారం దరఖాస్తు చేసుకోవలెను.

**2. స్క్రీనింగ్ టెస్ట్:**
23.08.2026 ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు
1) నిజామాబాద్ డివిజన్ వారు విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజ్ మాక్లూర్ పోలీస్ స్టేషన్ యందు
2) ఆర్మూర్ డివిజన్ వారు క్షత్రియ ఇంజనీర్ కాలేజీ యందు
3) బోధన్ డివిజన్ వారు జూనియర్ ఇంటర్ డిగ్రీ కాలేజీ యందు

**పరీక్షా విధానం :** ఆబ్జెక్టివ్ విధానం లో 200 మార్కులకు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని పైన తెలియజేసిన సెంటర్స్ నందు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుంది.

**3. శిక్షణ ప్రారంభం:**
స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు 01-09-2026 నుండి 31-10-2026 శిక్షణలో పాల్గొనవచ్చు.

**4. శిక్షణ సమయం :** ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకూ 2 నెలల శిక్షణ కాలంలో 10 గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించబడుతుంది. అందరు అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందించబడుతుంది. ఫీజు: ఇది పూర్తిగా ఉచిత కార్యక్రమం. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుం. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఎలాంటి సమాచారానికైనా ఈ దిగువ ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.
క్రాంతి : 9951943656 , 8712533273

## మదన్మోహన్ ట్రస్ట్ జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను, గోడప్రతులను ఆవిష్కరించడం జరిగింది. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా నిర్వహించనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో 70 కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని 5,000 కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. తొలిసారిగా కామారెడ్డిలో టాటా జాబ్ మేళా నిర్వహించినప్పుడు యువత నుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లో నిరుద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లను అందజేసి రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, మాజీ సర్పంచ్ రంగు రవీందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఎండి. రావు ఫ్, మండల యూత్ అధ్యక్షుడు గాండ్ల రంజిత్, పిప్పరి లింగం, అద్నాన్, నామాల రవి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా సర్దార్ సర్వాయి
## పాపన్న జయంతి వేడుకలు



**నవీపేట్: (ప్రజా జ్యోతి) ఆగస్టు 18:** మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకై మాజీ ఎంపీపీ రాజేంద్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ ప్రతినిధులు ఆవిష్కరణ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగాధర్ గౌడ్, రామా గౌడ్, పుట్ట శ్రీనివాస్ గౌడ్, మంత్రి రాజేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, బాలా గౌడ్, భాను గౌడ్, దయానంద్ గౌడ్, సంతోష్ గౌడ్ ,ప్రవీణ్ గౌడ్, నరేష్ గౌడ్ మరియు గౌడ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

**- ఘనంగా నిర్వహణ - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18 ప్రజాజ్యోతి** బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా







నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, గౌడ సంఘాల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

### కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు
## వెంటనే తులం బంగారం ఇవ్వాలి

**- మద్నూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా**

**డోంగ్లి ఆగస్టు 18(ప్రజాజ్యోతి)** కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని, తులం బంగారాన్ని వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. పథకాలను యధావిధిగా కొనసాగించాలని, తులం బంగారాన్ని వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రభుత్వం పేదల పెళ్లిళ్లకు అండగా ఉన్న ఈ పథకాలను నిలిపివేయడం సరికాదని, వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలతో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలే ఆసరా అని, వాటిని కొనసాగించక పోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని బీ ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, కృష్ణ పటేల్, సచిన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా పాపన్న జయంతి ఉత్సవాలు



**గుమ్మడిదల (ప్రజాజ్యోతి)** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన పాపన్న ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాపన్న గౌడ్ సేవలు, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులర్పించారు.

## పాపన్న జయంతి ఉత్సవాలను విస్మరించిన కమిషనర్

**- అధికారికంగా నిర్వహించాల్సిన వేడుకలకు దూరం - కమిషనర్ తీరుపై గౌడ సంఘం నేతల ఆగ్రహం**

**జిన్నారం (ప్రజాజ్యోతి)** జిన్నారం మున్సిపాలిటీ కమిషనర్ నరేందర్ రెడ్డి వ్యవహారశైలి విమర్శలకు దారితీస్తోంది. మంగళవారం అధికారికంగా నిర్వహించాల్సిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించకపోవడంపై గౌడ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన మున్సిపల్ అధికారులు ముఖ్యమైన జయంతి కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.





**సోమవారం కమిషనర్‌ను నిలదీసిన కౌన్సిలర్లు**
మున్సిపల్ కమిషనర్ నరేందర్ రెడ్డి తీరుపై సోమవారం స్థానిక కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. మున్సిపాలిటీలో అధికారుల వ్యవహారశైలి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై కౌన్సిలర్లు కమిషనర్‌ను నిలదీశారు. ఈ నేపథ్యంలోనే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వంటి ప్రముఖ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించకపోవడంపై గౌడ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయం కోసం పోరాటానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి జయంతిని అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై ఉందన్నారు.

**తీరు మార్చుకోకపోతే పోరాటం**
కమిషనర్ నరేందర్ రెడ్డి తన వ్యవహారశైలిని మార్చుకోవాలని గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ పరిపాలన కొనసాగించాలని సూచించారు. అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. కమిషనర్ తీరు మారకపోతే భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గౌడ సంఘం నాయకులు హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మున్సిపల్ పాలనను పారదర్శకంగా కొనసాగించాలని వారు కోరారు.

## టీబీ రహిత మనూర్ కోసం ప్రత్యేక చర్యలు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 18:** టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మనూర్ మండలాన్ని టీబీ రహిత మండలంగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వైద్యాధికారి డాక్టర్ స్టాలిన్ తెలిపారు. మంగళవారం మనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్మూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ.. మనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో టీబీ అనుమానితులను గుర్తించి, సకాలంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మనూర్ గ్రామంలో ప్రత్యేక ఎక్స్‌రే క్యాంప్ నిర్వహించి టీబీ అనుమానిత లక్షణాలు ఉన్న 45 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా, అనుమానం ఉన్నవారు వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచన మేరకు పూర్తి స్థాయిలో చికిత్స తీసుకుంటే వ్యాధి నుంచి పూర్తిగా కోలుకోవచ్చని ఆయన తెలిపారు. గ్రామాల్లో టీబీ కేసులను నివారించడంతో పాటు ప్రజల్లో క్షయవ్యాధిపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధారెడ్డి, టీబీ సూపర్‌వైజర్ ప్రకాశ్, ఎంఎల్‌హెచ్‌పీలు శ్రావణి, అరుణ, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, పీహెచ్‌ఎన్ అనుకరుణ, ఆశా కార్యకర్తలు అనిత, సుజాత, మరోనిబాయి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 18:** నగల్గిద్ద మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సబ్‌కలెక్టర్ ఉమా హారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, గ్రామ సర్పంచులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భూకంభకోణంలో బయటపడ్డ
# మనోహరాబాద్ రెవెన్యూ అధికారులు

- భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని రిజిస్ట్రార్ చేసిన డివిజన్ రెవెన్యూ అధికారులు
- కోర్టులో స్టేటస్‌లో ఉన్నది లాక్ తీసి రిజిస్ట్రర్డ్ చేసిన వైనం

**మనోహరబాద్, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్ళాకల్ లో పరిధి సర్వే నంబర్ 490, 491, 492, గల భూమి వర్గంటి దశరథ రెడ్డి, అనంత రెడ్డి మరియు కిష్టారెడ్డి దశరెడ్డి పేరు పోర్జరి చేసి పేరున ఉన్న 7









ఎకరాల భూమినీ మహా లక్ష్మి పేరున అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసిన మనోహరబాద్ యంఆర్ఓ. ఆంజనేయులు.. మంగళవారం భూమి హక్కుదారు లు ఆఫీస్ ముందు గొడవకు దిగారు. మాకు అన్యాయం జరిగిందనీ బాధితుడు ఒకరు పురుగుల మందు చేతుల్లో పట్టుకొని తాగే ప్రయత్నం చేయగా పక్కనున్న వారు లాగేసారు. కబ్జాల్లో లేని వ్యక్తులకు పట్టా చేయడం వెనుక గతంలో ఉన్న తూప్రాన్ ఆర్ డి ఓ హస్తం ఉన్నదని భాదితులు నిలదీశారు. కోర్టులో ఉన్న దాన్ని లాక్ తీసిన ఆర్ డి ఓ రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపిస్తున్నారు. ఇంతతంతు జరిగిన సమాధానం ఇవ్వని ఎం ఆర్ ఓ.. భారీ మొత్తం లో కుంభకోణం జరిగినట్లు భాదితులు ఆరోపించారు. మా పరిస్తులు ఇలా ఉంటే సాధారణ సాధారణ వ్యక్తులు పరిస్థితి ఎలా అని నిలదీసిన భాదితులు..

# బొడ్మట్‌పల్లి సర్పంచ్ అవినీతి ఆరోపణలపై వాడి వేడిగా చర్చ

- టేక్మాల్ ఫోటోకు బొడ్మట్‌పల్లిలో బిల్లు
- ఇతర గ్రామాల్లో చేసిన పనుల ఫోటోలు పెట్టి బిల్లులు తీసుకున్న సర్పంచ్
- 15రోజుల కింద లేని ఎంబిలు తయారు చేయడం శోచనీయం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 18:** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామపంచాయతీ లో సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ పై అవినీతి ఆరోపణలు గత కొన్ని రోజులుగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సోమవారం డి ఎల్ పి ఓ యాదయ్య ఆధ్వర్యంలో బొడ్మట్ పల్లి గ్రామ పాలకవర్గం సమక్షంలో పంచాయతీ ఆవరణలో







జరిగిన విచారనలో అవినీతి ఆరోపణలపై వార్డు మెంబర్లు వాడి వేడిగా తమ ప్రశ్నలను అడిగారు. టేక్మాల్ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన లైట్లు ఫోటో తీసి వాటిని అప్లోడ్ చేసి 1,42,000 వేల రూపాయలను ఎంబి రికార్డ్ చేయించి బిల్స్ తీసుకున్నారని వార్డ్ మెంబర్లు ఆరోపించారు. అంతేకాకుండా ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న మోరికి బిల్లు తీసుకున్నట్లుగా వార్డు మెంబర్లు ఆరోపించారు. తాహసిల్దార్ కార్యాలయంలో పెట్టిన విద్యుత్ బల్బులకు బోడ్మట్ పల్లిలో బిల్లు చేసుకోవడం , దీన్ని అధికారులు ఎంబి చేయడం శోచనీయంగా మారింది. పలు రకాల పనులకు ఇతర గ్రామాల్లోని పాత ఫోటోలు పెడుతూ బిల్లులు తీసుకున్నట్టుగా సంబంధించిన వివరాలను డీఎల్పిఓ కు వార్డ్ మెంబర్లు అందజేశారు. చాలా పనులకు తక్కువ పని ఎక్కువ రూపాయలను విత్ డ్రా చేశారని వార్డు నెంబర్లు డి ఎల్ పి ఓ ముందు ఆరోపించారు. తను తప్పు చేయలేదంటూ తన మద్దతుదారులతో అధికారుల ముందు సర్పంచ్ మాట్లాడించడం హాస్యాస్పదం గా మారింది. విచారణపై డివిఎల్పిఓ యాదయ్యను వివరణ కోరగా.. ఈ లెక్కలకు సంబంధించిన రికార్డులను సీజ్ చేయడం జరిగింది. రికార్డులను పూర్తిగా పరిశీలించి రిపోర్ట్ తయారుచేసి నా పై అధికారీ డిపిఓ కు అందజేస్తానని వారు తెలిపారు. ఈ విచారణలో టేక్మాల్ ఎంపీఓ రియాజుద్దీన్ పంచాయతీ సెక్రటరీ రాందాస్ గ్రామ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ

**చేర్యాల,ఆగస్టు18(ప్రజాజ్యోతి):** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని ఎల్లమ్మ దేవాలయం హాలులో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముస్త్యాల గణేష్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా నమోదైన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు లేబర్ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రత్యేక చట్టం ద్వారా అన్నిరకాల ప్రమాద బీమా, మ్యారేజ్ గిఫ్ట్, డెలివరీ గిఫ్ట్, ప్రమాదంలో జీవన భృతి, పిల్లలకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, హెల్త్



స్కీములు తదితర హక్కులు లభిస్తాయని తెలిపారు. ఇటుక పట్టి, తాపీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఐరన్ వర్క్, సిమెంట్ గోదాం కార్మికులతో పాటు నిర్మాణ రంగంలోని అన్ని విభాగాల కార్మికులు తమ సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘాల ద్వారా నూతన లేబర్ కార్డులకు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక రంగ సమైక్య ఏఐటీయూసీ నాయకులు రామగల్ల నరేష్, బండయ్య అశ్విని, పశువుల నవీన్, ముత్యాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్‌గూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**చేర్యాల, ఆగస్టు18(ప్రజాజ్యోతి):** జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం,సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి సూచన మేరకు చేర్యాల మండలం శభాష్‌గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా యామ సిద్దులు, గౌరవ అధ్యక్షులుగా శ్రీరాముల ఉప్పలయ్య,ఉపాధ్యక్షులుగా గంగి బాబు, ప్రధాన కార్యదర్శిగా సుంకోజు నరసింహ చారి, కోశాధికారిగా మేకల రాజు, కార్యదర్శులుగా కుమ్మరి తిరుపతి, గాడిపల్లి నరసింహులు, ఏదుల సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంజ మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు



నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు పుర్మ ఆగం రెడ్డి, కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడపు చంద్రయ్య, కొండపోచమ్మ చైర్మన్ గూడెం మహేష్, జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, జనగామ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం, చింతల మల్లేశం, మంతపురి భూమయ్య, నాగపురి గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నమల బాబు, తాళ్లపల్లి నరసయ్య, బైతి శ్రీశైలం, లింగంపల్లి బాబు, చిన్నమల్ల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి

**మెదక్ (ప్రజాజ్యోతి )** బహుజన నాయకుడు పోరాట యోధుడు బడుగు బలహీన వర్గ అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" అని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతిని పురస్కరించుకొని పసుపులేరు రోడ్డున రేణుక ఎల్లమ్మలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. బీసీ అధికారులు బిసి కుల సంఘాలు ఇతర కుల సంఘాలతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న గౌడ్ మొగల్ సామ్రాజ కోటలను బద్దలు కొట్టి 12 వేల గెరిల్లా సైన్యంతో తన 20 వా ఏటా గోల్కొండ ను










ఏలిన తెలంగాణ తొలి వీరుడు పోరాట శక్తిగా మల్చుకొని తెలంగాణ నేతలపై స్వీయ పాలనకు పునాదివేసి అసాధారణ ప్రజా యోధుడుగా మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక సమానతలు దోపిడి వ్యవస్థకు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి ప్రజల ఆత్మగౌరవం కోసం చరితగా తిరుగుబాటు చేసి సామాన్య నాయకుడి నుంచి అధికార వ్యవస్థ ను స్థాపించి ప్రజావీరుడుగా అనిపించుకున్నాడు సర్దార్ పాపన్న చరిత్ర చిరస్థాయిగా నిలిచి పోయింది.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, స్నేహితులు చాకలి సర్వనా మంగలి మాసన్న కుమ్మరి గోవిందు జక్కుల పేరు మాల్ వివిధ సామాజిక వర్గాలకు వారితో అనుచరాల గణాన్ని ఏర్పాటు చేసుకొని చారిత్రక విజయాలను సాధించి గోల్కొండ ను ఏలిన తెలంగాణ చత్రపతిగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్ బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి గంగా కిషన్ ఎక్సైజ్ సూపర్నిండెడ్ నరసింహారెడ్డి బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, బీసీ కుల సంఘ ప్రతినిధులు దామోదర్ గౌడ్ జనార్దన్ గౌడ్ గడ్డమీది కృష్ణ గౌడ్ ఇతర కుల సంఘాలు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిబ్బంది గుడి అధ్యక్షులు విద్యాధర్ గౌడ్ పాల్గొన్నారు.

**కొండపాక, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** ఒక క్షణాన్ని శాశ్వతంగా నిలిపేది ఫోటో.. మాటల్లో చెప్పలేని భావాలను కళ్లముందు ఆవిష్కరించేది ఫోటోగ్రఫీ. కాలం మారుతున్న కొద్దీ కెమెరా రూపం మారినా, ఒక అద్భుతమైన క్షణాన్ని భద్రపరిచే ఫోటోగ్రఫీ ప్రాధాన్యం మాత్రం రోజురోజుకూ పెరుగుతోంది. ఫోటోగ్రఫీ కళకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఫోటో కేవలం ఒక చిత్రం కాదు.. అది ఒక సంఘటనకు సాక్ష్యం, ఒక జ్ఞాపకానికి ప్రతిరూపం, ఒక తరానికి చరిత్ర. ప్రకృతి అందాలు, పండుగలు, సంస్కృతి, ప్రజల జీవన విధానం నుంచి సామాజిక సమస్యలు, విపత్తులు, చారిత్రక ఘటనల వరకు ఎన్నో విషయాలను ఫోటోలు తరతరాలకు చేరవేస్తున్నాయి.

**సాంకేతిక విప్లవంతో కొత్త రూపం**

ఒకప్పుడు కెమెరాతో ఫోటో తీయడం ప్రత్యేక






# ఒక్క క్లిక్.. చరిత్రకు సజీవ సాక్ష్యం!

- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




అనుభవంగా ఉండేది. నేడు స్మార్ట్‌ఫోన్ చేతిలోకి రావడంతో ప్రతి ఒక్కరూ ఫోటోగ్రాఫర్‌గా మారారు. డిజిటల్ కెమెరాలు, మొబైల్ కెమెరాలు, డ్రోన్లు, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతిక పరిజ్ఞానం ఫోటోగ్రఫీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయి.

**వార్తా రంగంలో ఫోటోకు ప్రత్యేక స్థానం**

పత్రికా రంగంలో ఫోటోగ్రఫీకి అత్యంత కీలకమైన స్థానం ఉంది. ఒక మంచి వార్తా చిత్రం వందల పదాల సమాచారాన్ని ఒక్క క్షణంలో పాఠకుడికి అందిస్తుంది. సంఘటన తీవ్రతను, ప్రజల భావోద్వేగాలను, సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఫోటో పాత్ర అమూల్యం. ఒక క్లిక్‌లో క్షణం.. ఒక ఫ్రేమ్‌లో చరిత్ర.. ఒక ఫోటోలో ఎన్నో కథలు అనే సందేశంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి ఒక్కరిలో సృజనాత్మకతను, జ్ఞాపకాలను భద్రపరిచే తపనను పెంచుతోంది.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

- ఇంచార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య
- తొగుట మండలం బందారుపల్లి గ్రామంలో ఆరుతడి పంటలను పరిశీలన

**తొగుట, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వరి పంటలకు బదులుగా ఆరు తడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య సూచించారు. తొగుట మండలం బందారుపల్లి గ్రామంలో ఆరు తడి పంటలను పరిశీలించిన అనంతరం ఇంచార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో





మార్పులు, వర్షపాతం లోపం, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి పరిస్థితులు వ్యవసాయం పై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణలో భాగంగా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించే విధంగా కంది మరియు అలసందలు పంటలను పరిశీలించామని, రైతులు తమ ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత మరియు నేల స్వభావం పరిగణనలోకి తీసుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడకపోవడంతో భూగర్భ జలాలు తగ్గి బోర్ల నుండి పంటలకు సరిపడే విధంగా పారకపోవడం జరుగుతుందని, గింజ కట్టే దశలో నీళ్లు అందక పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, రైతులు తక్కువ నీటితో సాగు అయ్యే ఆరితడి పంటలు సాగు చేయాలని సూచించడం జరుగుతుందన్నారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న సాగునీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణ చేపట్టడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని ప్రభుత్వం స్థిరీకరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, గ్రామ సర్పంచ్ కోలా వెంకటస్వామి, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతి

**చేర్యాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ)కు వినతిపత్రం అందజేశారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో చేర్యాల మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖాజా ఆధ్వర్యంలో ఎస్‌ఈను కలిసి పట్టణంలోని విద్యుత్ సమస్యలను వివరించారు. మున్సిపల్ పరిధిలోని 3, 5, 7, 12వ వార్డులతో పాటు శివారు కాలనీల్లో రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని కోరారు. ఇళ్లకు విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండటంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, కొన్ని వార్డుల్లో కొత్త విద్యుత్ స్తంభాల అవసరం ఉందని ఎస్‌ఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త స్తంభాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఎస్‌ఈ త్వరలోనే చేర్యాల పట్టణానికి అదనపు విద్యుత్ స్తంభాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్ము రాజేశ్వరి, వెలుగుల దుర్గయ్య, పొతుగంటి ప్రసాద్, మహమ్మద్ షరీఫా బేగం తదితరులు పాల్గొన్నారు.



# ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి

- ఆగస్టు 20న కలెక్టరేట్ ముట్టడి
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్





**చేర్యాల, ఆగస్టు18 (ప్రజాజ్యోతి):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 20న సిద్దిపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.... కేంద్రంలో 10 లక్షలు, రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, రెండున్నరేళ్లలో 62 వేలు మాత్రమే భర్తీ చేసిందని విమర్శించారు. 20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఉండగా 7 వేలకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమేనన్నారు. పెండింగ్‌లో ఉన్న 11 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఆగస్టు 20న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు స్వర్గం శ్రీకాంత్, తడూరి ప్రవీణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తపస్పల్లి రిజర్వాయర్
# నుంచి సాగునీరు విడుదల చేయాలి

- తపస్పల్లి గేట్ల వద్ద బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**కొమురవెల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):-** తపస్పల్లి రిజర్వాయర్ నుంచి చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, కొమురవెల్లి మండలాలకు కాలువల ద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం తపస్పల్లి రిజర్వాయర్ గేట్ల వద్ద ధర్నా నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచన మేరకు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రిజర్వాయర్‌లో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ఆయకట్టు ప్రాంతాలకు కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నందున అధికారులు వెంటనే స్పందించి నాలుగు మండలాల పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా కాలువలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తపస్పల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**త్వరలో సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణకు కమిటీ సభ్యుల నిర్ణయం**



**పరిగి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పరిగి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, సేవలను స్మరించుకున్నారు. సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. అలాగే పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకులు ముకుంద నాగేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరిగిలో త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు ఈ. ఆనంద్ గౌడ్, జి. వెంకటయ్య గౌడ్, జ్యోతిర్లింగం గౌడ్, శ్రీనివాసులు గౌడ్, మహేష్ గౌడ్, కుమార్ గౌడ్, జి. ఆనంద్ గౌడ్, చిన్న నరసింహులు, వెంకటేష్, నరేష్, రామన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తారానగర్ తుల్జా భవాని అమ్మవారికి శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు

**తారా నగర్ తుల్జాభవాని అమ్మవారికి శ్రావణమాసంలో శుక్ర, మంగళవారాలలో ప్రత్యేక అలంకరణలు**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్ లో శ్రావణ మంగళవారం పురస్కరించుకొని ఆలయములో లలితా సహస్రనామం స్తోత్రం కుంకుమార్చన దేవి ఖడ్గమాల కుంకుమార్చన జరుపబడును అని ఆలయ పండితులు ప్రణీత్ కుమార్ తెలిపారు. అదేవిధంగా శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయములో రావణ శుక్రవారం నాడు అమ్మవారికి పసుపు పచ్చ చామంతి పూలతో అలంకరణ జరిపించారు. 21-08-2026 శుక్రవారం నాడు తమలపాకులతో విశేష అలంకరణ, జరుపబడును దేవి ఖడ్గమాల కుంకుమార్చన, పాల పాయసం నైవేద్యముగా సమర్పించబడునని ఆలయ అర్చకులు తెలిపారు. 25-08-2026 మంగళవారం నక్షత్ర హారతి, భక్తులచే సామూహిక లలితా సహస్రనామం స్తోత్రం కుంకుమార్చన నిర్వహించబడును. 28-08-2026 శుక్రవారం పౌర్ణమి రోజున అమ్మవారికి ఐదు రకముల పండ్లతో విశేష అలంకరణ నిర్వహించనున్నారు. అదేవిధంగా 4-09- 2026 శుక్రవారం అశ్విని రోజున 72 చీరలతో దేవి అలంకరణ, ఇది ఖడ్గమాల కుంకుమార్చన, బెల్లం నైవేద్యం అమ్మవారికి సమర్పించబడును అని ఆలయ అర్చకులు తెలిపారు. 11-09-2026 శుక్రవారం అమావాస్య రోజున అమ్మవారికి గుమ్మడికాయలతో విశేష అలంకరణ దీవి ఖడ్గమాల కుంకుమార్చన జరుపబడునని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు.


## మదినగూడలో ప్రమాద బాధితుడికి మిరియాల ప్రీతమ్ ఆర్థిక సాయం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదినగూడ డివిజన్ పరిధిలో ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి జారిపడి గాయపడిన దినేష్ అనే వ్యక్తి ప్రస్తుతం ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చికిత్సకు ఎలాంటి అండదండ లేని వ్యక్తి అండగా నిలుస్తూ రూ. 20,000 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న తన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటాడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి, మనోజ్,అంజి, త్రిలోచన్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ముద్దు బిడ్డ సర్వాయి పాపన్న

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే
- హాజరైన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్



**కొత్తూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని షాద్ నగర్ లో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు,జాగీర్ దారులు,దేశ్ ముఖ్‌లు, భూస్వాముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు.

## సంగెం కలాన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం






- పల్లె ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలన్నదే మా లక్ష్యం
- పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు
- మీ సేవలు మరువలేం గ్రామ సర్పంచ్ కే మీనాక్షి

**తాండూరు, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో మంగళవారం రోజు సికింద్రాబాద్‌కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ నాగరాజు నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగెం కలాన్ గ్రామ సర్పంచ్ కే మీనాక్షి అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్యా శిబిరాన్ని ప్రారంభించారు. ఇట్టి శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి సమస్యతో బాధపడుతున్న రోగులను గుర్తించి, అవసరమైన వారికి శస్త్రచికిత్స కోసం సికింద్రాబాద్ లోని పుష్ప గిరి కంటి ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని కంటి వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు ఉచితంగా అందించా లనే ఒక్క లక్ష్యంతో ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో కామిని శ్రీనివాస్,పకిరప్ప, రాజేందర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్,స్థానిక పెద్దలు, ఆసుపత్రి వైద్య బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతల రెండవ ఆలయాల వార్షికోత్సవాలు







- యాగంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
- భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

**కొత్తూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ దేవతల రెండవ ఆలయాల వార్షికోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఉదయం వేళల నుంచే ప్రారంభమైన పూజా కార్యక్రమాలలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఉదయం 6 గంటలకు గణపతి పూజ,పుణ్యాహవాచనం,శ్రీ మైసమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేషార్చనలు, సర్వతోభద్రమండల అర్చన, అష్టోత్తర శతకలశ స్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మాదారం హైమావతి నరసింహ గౌడ్,బండి మనిలా కృష్ణ దంపతులు,మాసుల అండాలు అంజయ్య దంపతులు, వడ్ల వాణి విష్ణు చారి దంపతులు హాజరై యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారులు నాగరాజ్ శర్మ ను సన్మానించి,భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ మాట్లాడుతూ.. కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం దేవతల ఆశీస్సులు కోరారు. గ్రామస్థులందరూ ఏకమై పాల్గొనడంతో ఈ వేడుకలు అత్యంత విజయవంతంగా,ఆధ్యాత్మిక ఉత్సాహంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కడెంపల్లి సదానందం గౌడ్,కమ్మరి జనార్ధన్ చారి,మాజీ సర్పంచ్ జగన్,మాజీ ఎంపీటీసీలు బ్యాగరి యాదయ్య,జంగ గళ్ళ కృష్ణయ్య,మాదారం అనురాధ కృష్ణ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు గోవింద్ రెడ్డి,కర్రోళ్ల సురేందర్,కర్రోళ్ల లక్ష్మయ్య,మాసుల లక్ష్మయ్య,శంకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జంగ గళ్ళ శివ కుమార్,వడ్ల బాలరాజ్,శ్రీను ముదిరాజ్,రవి నాయక్, మేకల రాఘవేందర్ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పథకాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నానక్ రాంగూడ లో కళ్యాణలక్ష్మి సహ పేదల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ ర్యాలీ 18/08/2026 న కళ్యాణలక్ష్మి సహ పేదల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ పార్టీ కార్యాలయం నుండి నానక్ రాంగుడ లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్,బాబు జగ్జీవన్ విగ్రహాలకు వినతి పత్రం అంద జేయడం జరిగింది. అనంతరం కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ... కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి. ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయల చెక్కుతో పాటు లబ్ధిదారులకు తులం బంగారం తక్షణమే ఇవ్వాలి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బకాయి పడింది. కేసీఆర్ హయాంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డలకు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500, రూ 500కే గ్యాస్,ఆసరా పెన్షన్ రూ 4,000 హామీలను అమలు చేయాలి. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు,కంటి వెలుగు వంటి పథకాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.

కళ్యాణలక్ష్మిపై కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా వైఫల్యం చెందింది.. అందుకు మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం. పేదల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గితే ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు అంజమ్మ,బాలమణి, మాధవి, సుగుణ రాగం జంగయ్య యాదవ్,రాగం హరి శంకర్ యాదవ్, చెన్నం రాజు, సతీష్ ముదిరాజ్, నారాయణ, నరేష్ సింగ్, అనిల్ సింగ్,మధు కుమార్, ఖాదర్ ఖాన్, రమేష్ గౌడ్, ప్రభాకర్, అజీమ్, థాహెర్, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్
- శంషాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శంషాబాద్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు
- పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు





**రాజేంద్రనగర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ నేలపై సామాన్య ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి తన ధైర్యసాహసాలతో గోల్కొండ ఖిలాను పాలించే స్థాయికి చేరుకున్న పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడని అన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ తన పరాక్రమంతో పోరాటం చేసిన పాపన్న గౌడ్ ధైర్యం, తెగువ, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ గుప్త, గౌడ సంఘం నాయకులు సుధాకర్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, అశోక్ కుమార్ గౌడ్, చంద్రమోహన్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,మురళీ గౌడ్, నర్సిములు గౌడ్, యాదయ్య గౌడ్, విట్టల్ నాథ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మనోహర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ రావు,కొనమోల శ్రీనివాస్, పవిత్ర సాగర్, రాజేందర్, రమేష్, ఆనంద్,గుంటి చరణ్, శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాల చెందిన గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో వార్డులో కొత్త ట్రాన్స్ ఫార్మర్తో“లో వోల్టేజ్” సమస్యలకు చెక్

**లో వోల్టేజ్ వున్న వార్డుల్లోనూ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుకు చర్యలు : చైర్ పర్సన్ రజిత వెంకటేష్**



**పరిగి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** విద్యుత్ సమస్యల పరిష్కారానికి కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అక్బర్ హుస్సేన్ అన్నారు. పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఐదో వార్డు సిద్ధాంతి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్లను సందర్శించి విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రజిత వెంకటేష్ మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి అన్ని వార్డుల్లోనూ అవసరమైన చోట్ల ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షహేదా బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, కాలనీవాసులు అలాగే విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన అభిమానులు

**శుభాకాంక్షలు చెప్పిన బేడ బుడిగ జంగం సంక్షేమ సంఘం సభ్యులు**



**తాండూరు ఆగస్టు 18 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్,ఏఎంసి వైస్ చైర్మన్ కాసిం లను బేడ బుడిగ జంగం సంక్షేమ సంఘం తరపున మంగళవారం రోజు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెండవ సారి అవకాశం రావడం సంతోషకారమని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భారతకవి అజంత,ఉపాధ్యక్షులు భారతకవి వెంకటేష్, కడమంచి కేశవులు,ప్రధాన కార్యదర్శి సంకు మొగుల ప్ప,గౌరవ అధ్యక్షుడు కడ మంచి ఆశప్ప, కోశాధికారి సిరిగిరి మొగులప్ప,సలహా దారులు భారతకవి నరేష్, సిరిగిరి శేఖర్, సభ్యులు భారతికవి గణేష్,రుద్రాక్షల ఆంజనేయు లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కేశంపేట ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కేశంపేట మండల కేంద్రంలోని మెయిన్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్రాతి రమణయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలు మరవరానివని మరపు రానివని ఆయన అన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయననీ నిదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్ గౌడ్ ప్రకాష్ గౌడ్ పండు గౌడ్ తిరుపతి గౌడ్ రమేష్ గౌడ్ పాండుగౌడ్ మహేష్ గౌడ్ రవి గౌడ్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి శివాజీ మురళీమోహన్ యుగంధర్ జంగయ్య శేఖర్ రెడ్డి హరి కిషన్ రెడ్డి యాదయ్య అంజయ్య అభి జాజాల లక్ష్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో అడ్మిషన్లకు ఆగస్టు 31 వరకు అవకాశం

**పరిగి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టిఓఎస్ఎస్) ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపహాడ్ ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహదూర్ తెలిపారు.

అడ్మిషన్ ఫీజును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఆగస్టు 31 వరకు చెల్లించి ప్రవేశాలు పొందవచ్చని ఆయన వెల్లడించారు. చదువును మధ్యలో నిలిపివేసిన వారు, వివిధ కారణాల వల్ల సాధారణ పాఠశాల విద్యను కొనసాగించలేకపోయిన వారు, తమ విద్యార్హతలను మెరుగుపరుచుకోవాలనుకునే అభ్యాసకులకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. టిఓఎస్ఎస్‌లో పదవ తరగతి (ఎస్ఎస్‌సి), ఇంటర్మీడియట్ స్థాయిలో హెచ్ఇసి, సిఇసి, యంఇసి తదితర కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఓపెన్ స్కూల్ విధానం ద్వారా విద్యను కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన విద్యార్హతలను పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యాసకులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా అడ్మిషన్ పొందాలని సూచించారు.

మరిన్ని వివరాలకు 96038 09070, 88979 27485 ఫోన్ నంబర్ లకు సంప్రదించాలని తెలిపారు.

## పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

ఎండపల్లి, ఆగస్టు 18, ప్రజా జ్యోతి:
మండలంలోనీ గుల్లకోటలో గీత కార్మికుల సంక్షేమ సంఘం (గౌడ సంఘం)అధ్యక్షుడు గొల్లపల్లి సత్యం గౌడ్,గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు



వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. గౌడుల ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బిసగోని అంజి గౌడ్, గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి శంకర్ గౌడ్, పొన్నం నరేష్ గౌడ్, గర్వంద ఎల్ల గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పొన్నం వెంకటేష్ గౌడ్, గుండ గంగయ్య గౌడ్, అమరగొండ దివాకర్ గౌడ్, పొన్నం కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ ధరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

### తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొడిమ్యాల,ఆగస్ట్ 18,(ప్రజాజ్యోతి):
భూ భారతి కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం, జాప్యం సహించేది లేదని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన.. పెండింగ్ ఫైళ్లపై ఆరా



తీశారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, సాదా బైనామాలు, మీసేవ ఫైళ్లను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మీసేవ ద్వారా అందించే సర్టిఫికెట్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయంలో సమయపాలన పాటించాలని, నివేదికలను గడువులోగా సమర్పించాలని సూచించారు. తనిఖీలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ నరేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్‌పై దృష్టి

### జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్, పోక్సోపై అవగాహన

కొడిమ్యాల,ఆగస్ట్ 18,(ప్రజాజ్యోతి):
మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఎస్సై ఎ.నరేష్ కుమార్ సూచించారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం యాంటీ డ్రగ్స్, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుపై తీవ్ర



ప్రభావం చూపుతుందని తెలిపారు. చెడు స్నేహాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన నిబంధనలను వివరించారు. పోక్సో చట్టంపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలు, బాలికలను లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు ఈ చట్టం అమల్లో ఉందని తెలిపారు. అనుచిత ప్రవర్తన ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణానికి ముగ్గు పోసిన సర్పంచ్ బంగారి రమేష్

కాల్వ శ్రీరాంపూర్, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో విబిజి రాంజీ పథకంలో మంజూరైన ఇంకుడు గుంతలకు ముగ్గు పోసి పనులను సర్పంచ్ బంగారు రమేష్ మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అశోక్ కుమార్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డు సభ్యుడు జనగామ అనిత అన్వేష్, కారోబర్ గట్టయ్య., తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గణేష్ మండపాలకు ఉచిత కరెంట్

### 2 వేల మండపాలకు విద్యుత్ బిల్లులు కార్పొరేషన్ భరించనుంది: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18( ప్రజాజ్యోతి ):
రీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో



ఏర్పాటు చేసే అన్ని గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. మండపాలకు అయ్యే విద్యుత్ బిల్లులన్నింటినీ కార్పొరేషన్ చెల్లిస్తుందని చెప్పారు. నగరంలో ఏటా సుమారు 2 వేల గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

గత మూడేళ్లుగా



**సొంత ఖర్చులతో బిల్లుల చెల్లింపు:**
గత మూడేళ్లుగా కరీంనగర్‌లోని గణేష్ మండపాలకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలను తాను సొంతంగా చెల్లిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ప్రస్తుతం కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకున్న నేపథ్యంలో ఇకపై మండపాల విద్యుత్ బిల్లులను కార్పొరేషన్ భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.గణేష్ ఉత్సవాలను భక్తియుత, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అదే సమయంలో ట్రాఫిక్‌కు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

**అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..:**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని బండి సంజయ్ తెలిపారు. ఇప్పటి వరకు సుమారు రూ.22 వేల కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో రూ.5 వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పున నిధులు అందించామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీకి అప్పగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. 100 రోజుల్లోనే రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులను తీసుకొచ్చినట్లు తెలిపారు. గతంలో స్మార్ట్ సిటీ ద్వారా రూ.940 కోట్ల నిధులు తీసుకొచ్చి కరీంనగర్ అభివృద్ధికి వినియోగించినట్లు పేర్కొన్నారు.అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో కరీంనగర్‌ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని బండి సంజయ్ అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా కలిసి పనిచేయాలని సూచించారు.

**శ్రీరాంనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన:**
కరీంనగర్ పర్యటనలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో రూ.కోటి మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**లక్ష్మీపూర్, మల్కాపూర్‌లో వాటర్ పైప్‌లైన్‌కు భూమిపూజ:**
అనంతరం 16వ డివిజన్ పరిధిలోని లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు బండి సంజయ్ భూమిపూజ చేశారు. నగర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# సర్వాయి' పోరాటం స్ఫూర్తిదాయకం: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18( ప్రజాజ్యోతి ):
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకమని.. ఆయన ఆశయాలను అందరం కొనసాగిద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సర్వాయి పాపన్న 376 వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, బీసీ, గౌడ సంక్షేమ సంఘం నాయకులు సర్వాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్మికులకు ఎక్స్ గ్రేషియా, కాటమయ్య రక్షణ కిట్లు అందిస్తున్నట్లు వివరించారు. సంఘం నాయకులతో



మాట్లాడుతూఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఐక్యం గా పని చేస్తూ.. నియోజక వర్గాల వారీగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
చదువు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. తమ సంఘంలో బాలికల చదువుకు పెద్దపీట వేసి వారు ఉన్నత స్థానాల్లో నిలిచేలా కృషి చేయాలన్నారు.ఎక్సైజ్ శాఖ సమన్వయంతో జిల్లాలోని 3412 మంది కల్లుగీత కార్మికులకు (అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కరీంనగర్ 463, మానకొండూర్ 933, చొప్పదండి 975, హుజురాబాద్ 1041) కాటమయ్య సేఫ్టీ కిట్లు అందించినట్లు పేర్కొన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. జనగాం జిల్లాలో ఆయన నిర్మించిన కోట ఇప్పటికీ బ్రహ్మాండంగా ఉందన్నారు. ఆ మహనీయుడు ఆశయాలను, జీవన విధానం , దూరదృష్టి నేటి తరానికి తెలియజేయాలని పేర్కొన్నారు.
అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాపన్నలాంటి వీరులు అన్ని వర్గాలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పడాల స్వామి, గౌడ్ పులి ఆంజనేయులు గౌడ్ , పడాల అజయ్ గౌడ్, దూలం అంజన్న గౌడ్, తాళ్లపల్లి ఎల్లగౌడ్, మాచర్ల ఆంజనేయులు గౌడ్ , బుర్ర ముత్తయ్య గౌడ్, సాగర్ గౌడ్ నరసయ్య గౌడ్, రాజు గౌడ్, రమేష్ గౌడ్,మహిళా నాయకులు సుజాత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యేకు చూపు మందగించిందా..?

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు చూపించి ఉచిత ఆపరేషన్ చేయిస్తాం

### జువ్వాడి కృష్ణారావు ఎవరో తెలియదనడం విడ్డూరం.. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఘాటు విమర్శలు

కోరుట్ల, ఆగస్ట్ 18 ప్రజాజ్యోతి:
కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు రాజకీయ వాస్తవాలు కనిపించడం లేదని, ఆయనకు చూపు మందగించిందేమోనని కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. అవసరమైతే జగిత్యాల ఎమ్మెల్యే



డాక్టర్ ఎం. సంజయ్ కుమార్‌కు చూపించి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని అన్నారు.కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎం.ఎ. నయీమ్ తదితరులతో కలిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఎవరో తెలియదని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వ్యక్తి జువ్వాడి కృష్ణారావు అని పేర్కొన్నారు.స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు తనయుడిగా, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్‌గా జువ్వాడి కృష్ణారావుకు నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. కోరుట్ల పట్టణంలో ఆయనకు స్వగృహం ఉండటంతో పాటు, ఆయన ఓటు కూడా కోరుట్ల నియోజకవర్గంలోనే ఉందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూతపడిన ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తిరిగి తెరిపించేందుకు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో గతంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రతి నెల 22వ తేదీన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్రలు నిర్వహించిన విషయాన్ని ఎమ్మెల్యే మర్చిపోయారా అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధిలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు చేసిన సేవలు కీలకమని, గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.బీడీ కార్మికుల పెన్షన్ల విషయంలో గత ప్రభుత్వ వైఖరిపై కూడా వారు విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్‌లో ఉందని చెప్పుకున్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడా వారు ప్రశ్నలు సంధించారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న జువ్వాడి కృష్ణారావుపై ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ నేతలు అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడి గురించి మాట్లాడే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు.అలాగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, కోరుట్ల నియోజకవర్గంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఎమ్మెల్యే కనీసం పూలమాల వేయలేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఇకపై అహంకారపూరిత వ్యాఖ్యలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ నేతలు సూచించారు. జువ్వాడి కృష్ణారావుపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన రాజకీయ సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ నాయకుడు పోతుగంటి శంకర్ గౌడ్, నాయకులు సురేష్, నర్సారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందికట్కూరులో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట ఆగస్టు 18(ప్రజా జ్యోతి):
తెలంగాణ గడ్డపై పుట్టి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.అని గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్ గౌడ్ అన్నారు మంగళవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట



మండలంలోని కందికట్కూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, ఐక్యత కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండలం గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు విప్లవ్ గౌడ్ ఉప సర్పంచ్ అజయ్ మండల ప్యాక్స్ వైస్ చైర్మన్ యాస తిరుపతి మాజీ సర్పంచ్ అమర్. బిగుళ్ళ అనిత తిరుపతి మాజీ ఎంపీటీసీ దొమ్మాటి కిషోర్ గౌడ్ వార్డు సభ్యులు క్యాషియర్ లక్ష్మణ్ గౌడ సంఘం డైరెక్టర్లు అంజయ్య లక్మిరాజ్యం కనకయ్య శేఖర్ కనకయ్య శ్రీనివాస్ సురేష్ గౌడ సంఘం సభ్యులు ముత్యం రాములు రోషాల్ గౌడ్ రామచంద్రం దొమ్మాటి కిరణ్ వెంకటేశం బత్తిని శ్రీనివాస్ తాళ్లపెల్లి శ్రీహరి రంగు రజినీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సేకరణను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి.. అక్టోబర్ 15 వరకు కునారం ఆర్ఓబీ పూర్తి చేయాలి

### భూ సేకరణపై రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేస్తూ సమస్యలను పరిష్కరించాలి: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):
అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలిసి అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి బైపాస్ రోడ్డు, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, తదితర అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రెగ్యులర్‌గా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని సూచించారు. భూ యజమానులకు సంబంధించిన సమస్యలు, భూ వివరాల పరిశీలన, రికార్డుల పరిశీలన, పరిహారం చెల్లింపులు తదితర అంశాలను వేగవంతం చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ కీలకమైనందున, పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణీత లక్ష్యాల మేరకు పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ సజావుగా జరిగేలా అవసరమైన చోట భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని, అభివృద్ధి పనుల పురోగతికి భూ సేకరణ కారణంగా ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కూనారం ఆరోబీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అక్టోబర్ 15 నాటికి రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేసి వాహనాల రాకపోకలు జరిగే విధంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ. భావ్ సింగ్ , రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



# కలిగినంతలో ఇతరులకు సేవచేయాలి





సత్తుపల్లి ఆగస్టు18 (ప్రజా జ్యోతి) మనకు కలిగినంతలో ఇతరులకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని,దమ్మపేట మండల అభివృద్ధి అధికారి భీమిరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండల పరిధి లోగల గౌరిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ యూనిట్ అధ్యక్షులు ఎస్.కేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నేత్రవైద్య పరీక్షా శిబిరం,పేదవర్గాలకు రూ..40 వేల రూపాయల విలువగల క్యారేజీల పంపిణీ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కేశవరెడ్డి,సత్యవతి దంపతులు తమ మనుమడు గాదె ఇషాన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ ప్రజల కొరకు నేత్ర వైద్య శిబిరం, శ్రామికులకు క్యారేజీలు వితరణ చేయడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిగూడెం సర్పంచ్ తోటకూరి అనూష శ్రీనివాసరావు,ఉపసర్పంచి పుచ్చకాయల స్వప్న నర్సారెడ్డి,గ్రామ పెద్దలు ముత్తారెడ్డి,బండి పిచ్చిరెడ్డి,ఏరువ సత్యనారాయణ రెడ్డి, దేవగిరి కేశవరెడ్డి, శరత్ మాక్స్ విజన్ నేత్ర వైద్యశాల సిబ్బంది విక్రమ్ సింగ్,భీష్మ ప్రియ, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఏ.యస్.ప్రకాశరావు, జి.కృష్ణయ్య, బోడేపూడి బాబు,బూరుగు దాసు,సాంబశివరెడ్డి, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

◆ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి ◆ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం,బడుగు--బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి,డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జానయ్య, నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, పోలంపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, గజ్జెల్లి వెంకన్న, నూతి సత్యనారాయణ గౌడ్, పూడుగు శ్రీనివాస్ గౌడ్, బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్,బిచ్చాల తిరుమలరావుగౌడ్, మారగాని సుదర్శన్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, మూడు ముంతల గంగరాజు గౌడ్, కొమిలి శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాసరావు, మార్కం లింగయ్య గౌడ్, దాసరి శ్రీరాములు గౌడ్, అల్లిక అంజయ్య, పగడాల నాగరాజు,గుడిద శ్రీనివాస్,వట్టికూటి ఉమాదేవి,డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర ప్రదీప్,మొక్క శేఖర్ గౌడ్, బిసి కుల సంఘ నాయకులు, వెనుకబడిన తరగతుల కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిగూడెం కంపు కొడుతుంది..!

◆ నెల రోజులకు ఒక్కే సారే చెత్త ట్రాక్టర్. దోమల స్వైర విహారం..

◆ ఎక్కడి చెత్త అక్కడే. మురుగు నీరు పారక.. దుర్గందం..







నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రజా జ్యోతి : పాలకుల నిర్లక్ష్యం...ప్రజలకు శాపంగా మారుతుంది....మురుగు కాల్వలు శుభ్రం చేయక... చెత్త ట్రాక్టర్లు తిప్పక..చెత్త చెదారం తో నిండిన ఖాళీ స్థలాలు వెరసీ కంపు కొడుతుంది.. ఇది ఎక్కడో కాదండి...నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం పంచాయతీ దుస్థితి. పంచాయతీ పాలకుల పట్టింపు లేక.. పంచాయతీ అధికారి పర్యవేక్షణ లేక పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతుంది... పంచాయతీలో ఉన్న వీధులలో మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవటంతో చెత్త చెదారం పేరుకపోయి... మురుగునీరు కదలక దుర్గంధం వెదజల్లుతుంది.. ' గ్రామంలో ఫాగింగ్ విషయం ను ప్రజలు మరిచిపోయారు. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణ కోసం నెల రోజులకొకసారి మాత్రమే గ్రామంలో తిప్పుతున్నారు. దీంతో ప్రజల ఇళ్లలో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తున్నారు. ప్రజలు పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు పంచాయతీ పాలకుల పని తీరు పై చర్యలు తీసుకోవాలని... వెంటనే గ్రామంలో ఫాగింగ్ చేయించటం, మురుగు కాల్వలు శుభ్రం చేయించటం, ప్రతీ రోజు చెత్త సేకరణ కోసం పంచాయతీ ట్రాక్టర్ ను అన్ని వీధులలో తిప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రాపర్టీ, దొంగతనం కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

◆ పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





కొత్తగూడెం కలెక్టరేట్ ,పాల్వంచ/ ఆగస్టు 18,(ప్రజా జ్యోతి) జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం అధికారులు, సిబ్బందితో స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ప్రాపర్టీ కేసులు, దొంగతనం కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించడంతో పాటు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి, చోరీకి గురైన ఆస్తి రికవరీ దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలను వినియోగించే వారిని గుర్తించి వారికి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్లను నిరంతరం సమీక్షిస్తూ సంబంధిత వ్యక్తుల కదలికలు, కార్యకలాపాలపై నిఘా కొనసాగించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్‌తో పాటు నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాల ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్-112కు ఫోన్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు నాగరాజు, సాయి కిషోర్ రెడ్డి, విజయ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి మంత్రి పర్యటనను విజయవంతం చేయండి



నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రజా జ్యోతి: రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మండలంలో జరిగే పర్యటన ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఒక ప్రకటన ను విడుదల చేశారు. మండలం లోని చెరువుమాధారం లో సోలార్ వినియోగం పై అవగాహన సదస్సు ను నిర్వహిస్తారని పేర్కొన్నారు. బుద్ధారం, కొంగర గ్రామంలో పీఆర్ రోడ్డు నిర్మాణం కు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. నేలకొండపల్లిలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. బోదులబండ లో వివాహ వేడుకలలో, చెన్నారం లో గృహ ప్రవేశం వేడుకలలో పాల్గొంటారని తెలిపారు. సుర్దేపల్లి, ఆచార్లగూడెం పలువురు ను పరామర్శించనున్నట్లు తెలిపారు. 'కావునా పర్యటన ను జయప్రదం చేయాలని కోరారు.

# స్పాట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్‌లో నూతన బాధ్యతలు

◆ సామాజిక సేవకు గుర్తింపుగా పలువురికి కీలక పదవులు



సత్తుపల్లి ఆగస్టు18(ప్రజా జ్యోతి) స్పాట్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ-కరప్షన్ అసోసియేషన్‌లో సభ్యుల కృషి,సంస్థ పట్ల విశ్వాసం, సామాజిక సేవలను పరిగణనలోకి తీసుకుని పలువురికి నూతన బాధ్యతలు అప్పగించారు. సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాలు, నిర్ణయాల మేరకు ఈ పదోన్నతులు చేపట్టినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.సంస్థలో నూతన బాధ్యతలు చేపట్టిన వారిలో బానోత్ వీరప్రతాప్(తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్), నూనావత్ శ్రీను(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ ప్రెసిడెంట్) బారూడి ప్రవీణ్ కుమార్(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్) బానోతు నందు నాయక్ (సౌత్ ఇండియా చైర్మన్) ఉన్నారు. పదోన్నతులు పొందిన అభ్యర్థుల నియామకాలను సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ బీ. వీరన్న, వైస్ చైర్మన్ పి. రామారావు, నేషనల్ డైరెక్టర్ ఎం. వీరాస్వామి, నేషనల్ లీగల్ చైర్మన్ సందీప్ కుమార్ ఆదేశాలు, నిర్ణయాల మేరకు చేపట్టినట్లు తెలిపారు.నూతన బాధ్యతలు పొందిన వారికి సంస్థ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్టేట్ చైర్మన్ వెంకన్న నాయక్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

కామేపల్లి ప్రజాజ్యోతి ఆగస్టు 18 కామేపల్లి గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 18 19 తేదీలలో జరుగు నిరాహారదీక్ష కార్యక్రమంలో భాగంగా ఈరోజు కామేపల్లి ఎంపీడీవో సోమ్లా నాయక్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మాధవ శ్రీను మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్స్ మరణించిన వారికి మట్టి ఖర్చుల కింద 30 వేలు ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వారు ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏం మల్లికార్జున్ రావు యేసయ్య రాంబాబు రాము అనంత రాములు గోపాల్ లక్ష్మయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు


◆ పెంట్లం గౌడ బజారులో ఘనంగా నిర్వహణ ◆ గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి): అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెంట్లం గౌడ బజారులో పెద్ద గౌడు రాచకొండ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడూరు మధుసూదన్ రావు హాజరయ్యారు. రాచకొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాందాస్ ఎల్లయ్య, భూపతి నరసింహారావు, నర్సింగ్ సుధాకర్, ఈడూరి దేవి బాల కిరణ్ శర్మ, బొమ్మగోని ఎల్లయ్య, చెవుగోని సత్యనారాయణ, రాచకొండ రామచంద్రు, తుమ్మల లక్ష్మయ్య, భూపతి శ్రీను, నర్సింగ్ కృష్ణ, మాందాస్ బాలకృష్ణ, భూపతి సత్యనారాయణ, కాసాని శ్రీను, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పించండి

◆ మంత్రి వివేక్ వెంకట స్వామికి వినతిపత్రం అందజేసిన బహుజన ఐక్య వేదిక నాయకులు



కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ ఆగస్టు 18 ,(ప్రజా జ్యోతి) ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణా లేబర్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్,పరిశ్రమలు,మైన్స్, జియాలజి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకస్వామికి తెలంగాణా బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు, మణుగూరులో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు విచ్చేయుచున్న మంత్రిని పాల్వంచ సీ కాలనీ గేట్ వద్ద బూర్గుల విజయ్ భాస్కర్ (బాచి) ఆధ్వర్యంలో తెలంగాణా బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం, సెక్రటరి శనగ రామచందర్ రావు,సభ్యులు శనగ వెంకటేశ్వర్లు, మెంటం బలరాం, జూపూడి ప్రభాకర్, భూక్య శంకర్ లు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏపీ స్టీల్, యన్. యమ్.డీ.సీ, కేటీపీయస్ పాత ప్లాంట్ మూత పడడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగి, ఉపాధి అవకాశాలు లేక యువత నష్టపోతున్నారని, స్కిల్ డెవల్మెంట్ ప్రొగ్రాంలో భాగంగా జిల్లాకు నూతన పరిశ్రమలను నెలకొల్పి గత వైభవాన్ని జిల్లాకు మీ హయాంలో తీసుకరావాలని , ఇడస్ట్రీలియల్ కారిడార్, ఆటో నగర్ లాంటి పరిశ్రమలను నెలకొల్పాలని,కేటీపీయస్ ఏ స్టేషన్, బీ స్టేషన్ ఉత్పత్తి కాలం పూర్తి అయిన కారణంగా 710 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను తొలగించిన పరిశ్రమల యార్డ్ లో 2ఐ800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలని,, యన్.యమ్.డీ.సీ ప్లాంట్ ను, ఏపీ స్టీల్ ను పునరుద్దరణ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కర్మాగారాలను నిర్మించుటకు కావలసిన మౌళిక వసతులు పుష్కలంగా ఈ ప్రాంతంలో నెలకొని వున్నాయని, పరిశ్రమలు స్థాపించడం వలన నిర్మాణ భారం తగ్గుతుఃదని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు, అనంతరం మంత్రి వివేకును ఘనంగా సన్మానించారు

## అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో ఏర్పాటు చేయాలి

◆ మంత్రి వివేక్ వెంకటస్వామికి మాల సంఘాల జేఏసీ వినతి






అశ్వాపురం, అగస్ట్ 18,ప్రజాజ్యోతి అశ్వాపురం: మండల కేంద్రంలో తొలగించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో పునఃప్రతిష్ఠించాలని మాల సంఘాల జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు మణుగూరుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది వ్యక్తులు సమస్యలు సృష్టించి ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా తొలగించడం బాధాకరమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. విగ్రహాన్ని తొలగించడం దళిత సమాజాన్ని అవమానించినట్లుగా ఉందని మాల సంఘాల జేఏసీ నాయకులు చెట్టి సురేష్ అన్నారు. విగ్రహాన్ని గతంలో ఉన్న ప్రదేశంలోనే తిరిగి ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. సమస్యను పూర్తిగా తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## చేతిపంపు సమస్యకు తక్షణ పరిష్కారం

సర్పంచ్ మందా నాగరాజు చొరవతో మరమ్మతులు

బూర్గంపహాడ్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ఏజీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాల వద్ద పాడైన చేతిపంపు సమస్యకు సర్పంచ్ మందా నాగరాజు తక్షణ పరిష్కారం చూపించారు. చేతిపంపు పనిచేయకపోవడంతో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని పాఠశాల వార్డెన్ పద్మావతి సోమవారం సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన సర్పంచ్ విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ మందా నాగరాజు వెంటనే స్పందించారు. సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి చేతిపంపును పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ సిబ్బంది చేతిపంపును పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టారు. అనంతరం చేతిపంపు తిరిగి పనిచేయడంతో పాఠశాల విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, ఎంఐఎంను దేశం నుంచి తరిమికొట్టాలి

మొదటిపేజీ తరువాయి..

స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియాతో మాట్లాడారు. అంతకుముందు టవర్ సర్కిల్‌లోని మామాజీ జిలేబీ సెంటర్‌లో జిలేబీ తింటూ స్థానిక వ్యాపారులతో ముచ్చటించారు. టవర్ సర్కిల్‌లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వందేమాతరం బీజేపీకి, ఏ వ్యక్తికి సంబంధించినది కాదని, అది దేశ గౌరవానికి సంబంధించిన విషయమని బండి సంజయ్ అన్నారు. వందేమాతరం ఆలపించకుండా సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే అడ్డుకునే ప్రయత్నం చేయడం పట్ల దేశ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వందేమాతరం గీతాన్ని అవమానించడం స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన మహనీయులను అవమానించడమేనన్నారు.నాడు బ్రిటీష్ పాలకులు వందేమాతరం గీతాన్ని చూసి భయపడ్డారని, నేడు కాంగ్రెస్ నేతలు వందేమాతరం పూర్తి గీతాన్ని చూసి వణికిపోతున్నారని బండి సంజయ్ విమర్శించారు. వందేమాతరం స్ఫూర్తితో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించిన చరిత్ర ఉందన్నారు.ఇటలీ నుంచి భారత్‌కు వచ్చినంత మాత్రాన దేశభక్తి ఉన్నట్లు కాదని సోనియాగాంధీని ఉద్దేశించి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. భారతదేశ వేల ఏళ్ల చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని గౌరవించి ఆచరించడమే దేశభక్తి అని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి బలిదానాలు చేసిన మహనీయుల చరిత్రను కాంగ్రెస్ నేతలు గుర్తు చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ దేశభక్తిపైనా సెన్సార్‌షిప్ విధిస్తోందా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. జాతీయ పతాకం, వందేమాతరం కోసం ఉద్యమాలు చేసిన మహనీయులు దేశంలో ఎందరో ఉన్నారని, అలాంటి గీతాన్ని అవమానించడం వారందరినీ అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ వందేమాతరాన్ని అడ్డుకుంటే ఎంఐఎం ఏకంగా బహిష్కరిస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. ఎంఐఎం నేతలు మరోసారి వందేమాతరం గీతాలాపనను అవమానిస్తే హైదరాబాద్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద లక్షలాది మందితో సామూహికంగా వందేమాతరం ఆలపిస్తామని ప్రకటించారు. ఎవరు అడ్డుకుంటారో చూస్తామని అన్నారు.ఎంఐఎం పార్టీకి వందేమాతరం ఆలపించాలనే దేశభక్తి లేదని బండి సంజయ్ విమర్శించారు. గతంలో భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా ఎంఐఎం నేతలు దేశ వ్యతిరేక వైఖరి ప్రదర్శించారని ఆరోపించారు. ఎంఐఎంతో పాటు ఆ పార్టీకి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్‌ను కూడా దేశం నుంచి తరిమికొట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## 20 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 20 ఉదయం 7 గంటలకు యూకే స్థానిక కాలమానం ప్రకారం లండన్ చేరుకోనున్నారు. ఆగస్టు 21న ఉదయం 10:30 గంటలకు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావాట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం సందర్శించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్ కార్యక్రమం కోసం ఎమిరేట్స్ స్టేడియాన్ని సందర్శించనున్నారు. 22న ఉదయం 10:30 గంటలకు కేంబ్రిడ్జ్ బృందంతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. ఉదయం 11:30 గంటలకు లండన్ యూనివర్సిటీ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్‌ను సందర్శించ నున్నారు. సాయంత్రం 4 గంటలకు లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించనున్నారు. యూకే పర్యటన అనంతరం ఆగస్టు 23న సీఎం రేవంత్ రెడ్డి లండన్ నుంచి అమెరికాలోని బోస్టన్‌కు బయలుదేరి వెళతారు. అక్కడ కూడా పలు ప్రముఖ విద్యా సంస్థలను సందర్శించి సమావేశాల్లో పాల్గొననున్నారు. 24న ఉదయం 10:30 గంటలకు హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌ను సీఎం సందర్శించనున్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఎంఐటి క్యాంపస్‌ను సందర్శిస్తారు. అదే రోజు రాత్రి 7 గంటలకు బాస్టన్ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరనున్నారు. 25న ఉదయం 10:30 గంటలకు నోర్త్-ఈస్టర్న్ యూనివర్సిటీ క్యాంపస్‌ను సీఎం సందర్శించనున్నారు. సాయంత్రం 4 గంటలకు వర్జీనియా టెక్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందంతో సమావేశం కానున్నారు. 26న న్యూయార్క్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు, వివిధ వర్గాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉంది. అమెరికా పర్యటన ముగించుకుని ఆగస్టు 29న న్యూయార్క్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. 30న హైదరాబాద్ చేరుకోనున్నారు. మొత్తంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో యూకే, అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు, బిజినెస్ స్కూళ్లను సందర్శించడంతో పాటు పలు ప్రతినిధి బృందాలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ పర్యటన ద్వారా విద్య, పరిశ్రమలు, పెట్టుబడులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు సంబంధించిన అంశాలపై చర్చలకు అవకాశం ఉండనుంది.

### రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలోకి లక్షల కోట్ల ఆస్తులు

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో లక్షల కోట్ల విలువైన ప్రజల ఆస్తులకు రేవంత్‌రెడ్డి సర్కారు '22-ఎ' తో సంకెళ్లు వేసిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది మీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి విడిపించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్ట్రార్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని హరీశ్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నంబర్ పని చేయకపోయినా మా జనతా గ్యారేజ్ అంటే తెలంగాణ భవన్ తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. మూసిపరివాహక ప్రాంతంలోని ఇండ్లను హైడ్రా కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు జనతా గ్యారేజ్ తలుపు తట్టారని, అప్పుడు వాళ్లకు న్యాయం చేశామని అన్నారు. అదేవిధంగా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30 శాతం గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30శాతం కమీషన్ అడుగుతున్నారని అంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమిషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు



# గీత, చేనేతలకు కొత్త పింఛన్లు



మొదటిపేజీ తరువాయి..

దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

సమ్మిట్ / ఎక్స్ పో 2026'ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు,



శాస్త్రవేత్తలు, సీఈఓలు... మీ అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడి దారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవ డానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది' అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మూలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే విప్లవాత్మక పక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, ఎఐ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్‌ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే ఎఐ డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 ఇ÷ఎ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మూలధన సాయం, ÷ూఉ÷ు రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు ÷ుఉ-తిఖం÷ూ ద్వారా వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

**రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపీ ఈటల**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అంతా నా ఇష్టం..

మొదటిపేజీ తరువాయి..

వెనుక ఏ రకమైన ముడుపులు, ప్రయోజనాలు ఉన్నాయనే అనుమానాలను గిరిజన సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారంపై కలెక్టర్ మరియు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘించిన అదనపు బాధ్యతలు డిప్యూటీ డైరెక్టర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. తక్షణమే ఆ పురుష హెడ్మాస్టర్ డిప్యూటేషన్ రద్దు చేసి, అక్కడ మహిళా హెడ్మాస్టర్‌ను నియమించక పోతే ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నాయి. ఇంకా ఎన్నో అక్రమాలు దాదాపు 40 మందికి పైగా వర్కర్లను నియమించడం అక్రమార్చన దాదాపు ఒక్కొక్కరి వద్ద మూడు లక్షల రూపాయలు నుండి 5 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## నిషేధిత జాబితా భూ సమస్యలు పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

చెందాల్సిన అవసరం లేదని, నిజమైన ప్రైవేట్ ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. 22ఏ జాబితా విషయంలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో క్షేత్రస్థాయిలో కొన్ని తప్పులు జరిగాయని, వాటిని సరిదిద్దే పక్రియను ప్రభుత్వం వేగంగా చేపట్టిందని వివరించారు. ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదని పొంగులేటి అన్నారు. పొరపాటు జరిగితే దాన్ని అంగీకరించడం తో పాటు.. దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించిన కొన్ని ప్రైవేట్ భూములు, హైకోర్టు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు కూడా సాంకేతిక కారణాలతో 22ఏ జాబితాలోకి చేరినట్లు తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించామని, అర్హత ఉన్న భూముల రిజిస్ట్రేషన్ల పక్రియను పునరుద్ధరించామని మంత్రి వెల్లడించారు. 22ఏ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని, అర్హత ఉన్న నిజమైన ప్రైవేట్ ఆస్తులను వీలైనంత త్వరగా 22ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పేదల హక్కులు, ఆస్తులకు



ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. చట్టబద్ధంగా ఉన్న పేదల భూమిలో ఒక్క అంగుళాన్ని కూడా ప్రభుత్వం తీసుకోదని అన్నారు. ఇది పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని పేర్కొన్నారు. 22ఏ సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మంత్రి కోరారు. ప్రజల్లో అనవసరమైన ఆందోళన సృష్టించేలా ఆరోపణలు, ప్రచారం చేయడం సరికాదన్నారు. 'మేం జరిగిన తప్పును అంగీకరించి సరిదిద్దుతున్నాం. ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయడం మా ప్రభుత్వ విధానం కాదు' అని స్పష్టం చేశారు. అధికారులపై బాధ్యత నెట్టేసి ప్రభుత్వం చేతులు దులుపుకోదని, సమస్యకు పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆస్తులు, హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్

మొదటిపేజీ తరువాయి..

ప్రభావతి.. రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. దీంతో ఆమెను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ప్రభావతిపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే.. తమకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు ఏసీబీ అధికారులు సూచించారు. మరో వైపు అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ సిబ్బందిలో ఎటువంటి మార్పు రావడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. తరచూ ఎప్పుడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు లంచం తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగులు ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు. తాజాగా ఫూల్‌బాగ్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో అటువంటి ఘటనే చోటు చేసుకుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967